హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.139	220	250
సూర్యాపేట	రూ.135	200	230
నల్లగొండ	రూ.130	200	220

ఉష్ణోగ్రత గరిష్ఠం 28.5 । కనిష్ఠం 18.0



చిట్యాల మండలం వెలిమినేడులో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

సర్వేల సందడి

- క్షేత్రస్థాయి పరిశీలనకు కదిలిన యంత్రాంగం
- ఈ నెల 20లోగా నాలుగు పథకాలపై సర్వే పూర్తి
- 21 నుంచి 24 వరకు గ్రామసభలు
- 25న ఆన్‌లైన్‌లో లబ్ధిదారుల నమోదు ప్రక్రియ
- లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా అధికారుల కసరత్తు

నల్లగొండ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలోని పల్లెలు, పట్టణాల్లో సర్వేల సందడి మొదలైంది. గురువారం ప్రారంభమైన ఈ సర్వే ప్రక్రియ ఈనెల 20వ తేదీ వరకు కొనసాగనుంది. తదుపరి 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల జాబితాలను చదివి ఆమోదం తీసుకుంటారు. 25న ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ చేపట్టి 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను అమలు చేస్తారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందుకు అధికారులు ఉమ్మడి జిల్లాలో సర్వే ప్రక్రియను ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలో 1168 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మొత్తం 394 బృందాలు రైతు భరోసాకు సంబంధించి సర్వే నిర్వహిస్తున్నాయి. ప్రతీ బృందంలో వ్యవసాయ అధికారితో పాటు ఓ మిగతా 7వ పేజీలో...

బత్తాయి రైతుకు

సాగు కష్టాలు



బత్తాయి సాగు చేస్తున్న రైతులకు కష్టాలు వీడటం లేదు. వాతావరణ మార్పులు, వరుస తెగుళ్ల వ్యాప్తి, బత్తాయి ధరలు భారీగా పడిపోవడం, పెట్టుబడులు పెరగడంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం కరువై రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బత్తాయి సాగు ఏటా తగ్గుతూ వస్తోంది.

● ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ వ్యవసాయం

- వాతావరణ మార్పులతో తెగుళ్లు
- భారీగా పెరిగిన పెట్టుబడులు
- తగ్గిన దిగుబడి, ధర
- ప్రభుత్వ ప్రోత్సాహమూ కరువు
- నష్టపోతున్న రైతులు

కాయలే లేని బత్తాయి చెట్టు, మంగుపట్టిన బత్తాయి



త్రిప్స్ వ్యాపించడంతో ముడతలు పడిన ఆకులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు దశాబ్దాల క్రితం 2లక్షల ఎకరాలకు పైబడి బత్తాయి సాగుతో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండేది. అప్పట్లో నీటి వనరులు పరిమితం కావడం, బత్తాయి సాగుకు పెద్దగా నీటి అవసరం లేకపోవడంతో పాటు పంటకు అనుకూలమైన ఎర్రచల్క నేలలు అధిక విస్తీర్ణంలో ఉండటంతో బత్తాయి అధికంగా సాగైంది. కాలక్రమేణా బత్తాయి సాగులో రైతులకు కష్టాలు మొదలయ్యాయి. పంట గిట్టుబాటు కాకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. దీంతో తోటలను చాలా వరకు తొలగించారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 40వేల ఎకరాల్లో మాత్రమే బత్తాయి సాగవుతోందని అధికారులు చెబుతున్నా, 20వేల ఎకరాలే మిగిలిందని అంచనా.

వెంటాడుతున్న తెగుళ్లు

వాతావరణ మార్పులతో బత్తాయిని తెగుళ్ల వెంటాడుతున్నాయి. గాలిలో తేమ అధికం కావడంతో పాటు అకాల వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలు బత్తాయిని కోలుకోకుండా చేస్తున్నాయి. ప్రధానంగా వేరుకుళ్లు వ్యాప్తితో తోటలు నిలువునా ఎండిపోయాయి. ఎన్ని సస్యరక్షణ చర్యలు చేపట్టినా నియంత్రణలోకి రావడం లేదని రైతులు చెబుతున్నారు. మంగునల్లి వ్యాప్తి అధికమైంది. కాయ గోలి దశ ఉన్నప్పటి నుంచే నల్లి వ్యాపించి కాయ పైన ఉన్న తొక్కలోని రసం పీల్చి వేయడంతో నల్లని పెంకుగా మారుతోంది. ఆకులపై మచ్చలు ఏర్పడుతున్నాయి. దీంతో రంగు మారిన కాయను మార్కెట్‌లో వ్యాపారులు కొనుగోలు చేయడంలేదు. సాధారణ మందులకు నల్లి తగ్గడం లేదు. రెండేళ్లుగా ఈ నల్లి వ్యాప్తి అధికమైంది. ప్రతి 15 రోజులకోసారి సుమారు రూ.1,400 నుంచి రూ.2వేల వరకు వ్యయం చేసే మందులు పిచికారీ చేస్తున్నా మంగు నల్లి అదుపులోకి రావడం లేదు. బత్తాయిలో మిగతా 7వ పేజీలో...

● సాగులో సమస్యలు ఎదుర్కొంటున్నాం



తొమ్మిది ఎకరాల్లో బత్తాయి సాగు చేస్తున్నా. ప్రస్తుతం ఆరు సంవత్సరాల వయసు గల చెట్లు ఉన్నాయి. వేరుకుళ్లతో పాటు మంగు నల్లి వ్యాప్తి అధికంగా ఉంది. వాతావరణ మార్పులతో పంట దిగుబడులు సరిగా రావడం లేదు. ఎరువులు, పురుగు మందులు, కూలీల ధరలు రెండింతలయ్యాయి. దీంతో పెట్టుబడులు భారీగా పెరిగాయి. సాగు చాలా కష్టంగా ఉంది. బత్తాయి రైతులకు ప్రోత్సాహకాలు అందించి ప్రభుత్వం ఆదుకోవాలి.

\- కుందూరు మురళీధర్‌రెడ్డి, బత్తాయి రైతు, హాలియా



నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన బ్యాలెట్ బాక్సులను భద్రపరుస్తున్న సిబ్బంది

బ్యాలెట్ బాక్సులు

వచ్చేశాయ్

- పంచాయతీ పోరుకు ముందస్తు ఏర్పాట్లు
- గుర్తులు సైతం సిద్ధం చేసిన అధికారులు

నల్లగొండ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. గ్రామీణ ఓటర్లతో పాటు పోలింగ్ కేంద్రాల జాబితాను అధికారులు ఇప్పటికే విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలో పోలింగ్ కేంద్రాలను అధికారులు ఇప్పటికే ప్రకటించారు. నల్లగొండ జిల్లాలో 844 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో అధికారులు ముందస్తు సన్నాహక చర్యలు ప్రారంభించారు.

పంచాయతీ పోరుకు కీలకమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది. సాధారణ ఎన్నికల మాదిరిగా కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ రహితంగా ఉంటాయి. ఒక్కో బ్యాలెట్ పత్రంపై ఎన్నికల సంఘం సూచించిన గుర్తులు, నోటాను ముద్రించాల్సి ఉంటుంది. సర్పంచి అభ్యర్థికి 30, వార్డు మిగతా 6వ పేజీలో...

చెర్వుగట్టు జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

● వచ్చే నెల 2 నుంచి 9వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు ● సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఇలాత్రిపాఠి



చెర్వుగట్టు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్ ఇలాత్రిపాఠి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఫిబ్రవరి 2 నుంచి 9వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గురువారం చెర్వుగట్టుపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆమె మాట్లాడారు. ఆర్డీవో అశోక్‌రెడ్డి సమన్వయకర్తగా ఉత్సవ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పర్యాయం ఉత్సవాలకు సుమారు 3లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. దేవాదాయశాఖతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రధానంగా పారిశుధ్యం, పార్కింగ్, శాంతిభద్రతలు, విద్యుత్, ఆరోగ్య అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జాతర విధులు నిర్వర్తించే అధికారులు వారికి కేటాయించిన పాయింట్లలో కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా అదనపు కలెక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈనెల 27న మరోసారి సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, జాతర నిర్వహణ, అధికారులు తీసుకునే నిర్ణయాల్లో పార్టీ కార్యకర్తల జోక్యం లేకుండా సహకరిస్తానని అన్నారు. కల్యాణం, అగ్నిగుండాలకు భారీ సంఖ్యలో భక్తులు రానున్నందున ఏమాత్రం ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అంతకుముందు ప్రధానాలయం మూల విరాట్టు వద్ద ప్రత్యేక పూజల్లో కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొన్నారు. వారికి దేవస్థాన అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, డీఎస్పీ రమేశ్, ఆలయ ఈవో సిరికొండ నవీన్‌కుమార్, ఏసీ భాస్కర్, ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, మాజీ ప్రజాప్రతినిధులు బత్తుల ఊశయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, రేగట్టె నర్సిరెడ్డి, నేతకాని కృష్ణయ్య, దూదిమెట్ల సత్తయ్య, బండ సాగర్‌రెడ్డి, నల్ల వెంకన్న, సొగర్ల సైదులు, మేకల వెంకన్న, పాశం శ్రీనివాస్‌రెడ్డి, రేగట్టె రాజశేఖర్‌రెడ్డి, వారాల రమేశ్, రేగట్టె నవీన్‌రెడ్డి, గడుసు శశిధర్‌రెడ్డి, మల్ల శంకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

నార్కట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ల్యాబ్, రోగుల పడకలు, అవుట్ పేషెంట్, మందుల పంపిణీ, నిల్వ రికార్డులను పరిశీలించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలుంటాయని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఆశాకార్యకర్తలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణులను చైతన్యపర్చాలని సూచించారు. ఆమె వెంట మెడికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్ ఉన్నారు.

భూముల సర్వే పక్కాగా నిర్వహించాలి

(ఆంధ్రజ్యోతి, చిట్యాలరూరల్, చిట్యాల): రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న 'రైతు భరోసా' పథకానికి సాగులో ఉన్న భూముల గుర్తింపు సర్వేను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం చిట్యాల మండలం వెలిమినేడులో సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న భూముల వివరాల మేరకు సర్వే నిర్వహించాలన్నారు. వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేసే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. అంతకుముందు చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్, తహసీల్దార్ కృష్ణనాయక్, ఎంపీడీవో జయలక్ష్మి, మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు

ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● ఎస్పీ శరత్ చంద్ర పవార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం నల్లగొండ పరిధిలోని చర్లపల్లిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు నూతనంగా మిషన్ త్రిపుల్ ఆర్ నూతన కార్యక్రమాన్ని చేపట్టామని, ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు సాగనున్నామన్నారు. వాహనాలు నడిపే సమయంలో విధిగా రోడ్డు నియమాలు, నిబంధనలు పాటించాలని, దీంతో రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు. అతివేగంగా వాహనాలు నడపడంతోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాహనాలను నడిపే సమయంలో తమ ప్రాణాలతో పాటు కుటుంబసభ్యులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్స్, నియమ నిబంధనలు పాటించాలన్నారు. గ్రామాల్లో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలను కమిటీ వివరిస్తుందన్నారు. అనంతరం సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. చర్లపల్లిలో ఏడుగురితో రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీలో ఒక రిటైర్డు ఉద్యోగి, ఇద్దరు రాజకీయ నాయకులు, ఇద్దరు మహిళలు, ఇద్దరు గ్రామ పెద్దలు ఉన్నారు. కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, టూటౌన్ సీఐ రాఘవరావు, రూరల్ ఎస్ఐ సైదాబాబు, డీటీఆర్‌టీ ఇన్‌చార్జి, రిటైర్డు సీఐ అంజయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మురిపెం తీరకుండానే

మృత్యుఒడికి


● దైవదర్శనానికి వెళుతూ అనంత లోకాలకు..
● మహారాష్ట్రలో జరిగిన ప్రమాదంలో నలుగురు జిల్లావాసుల దుర్మరణం



కుమారుడికి పెళ్లయి ఎనిమిదేళ్లయింది. పిల్లలు కావడం లేదు. తిరగని ఆస్పత్రి లేదు. మొక్కని దేవుడు లేడు. వీరి యాతన చూసిన ఆ భగవంతుడు కరుణించి ఓ చిన్నారిని ప్రసాదించాడు. దీంతో ఆ ఇంట ఆనందాల పంట పండింది. లేకలేక కలిగిన ఆ చిన్నారిని అల్లారు ముద్దుగా పెంచుకుంటూ సాగిపోతున్న ఆ కుటుంబం గతంలో ఓ సారి మొక్కిన మొక్కు తీర్చుకోవాలని సంకల్పించింది. సంక్రాంతి పండుగ అందరం ఒక చోట కలిసి చేసుకొని, అనంతరం మొక్కు తీర్చుకునేందుకు వెళ్దామని నిర్ణయించుకున్నారు. అనుకున్నట్లుగానే కుటుంబ సభ్యులంతా కలిసి మొత్తం 14 మంది ఒక దగ్గరికి చేరుకొని షిర్డీ సాయినాథుడి దర్శనంకోసం బయలుదేరారు. ఆ సాయినాథుడి దర్శనం పూర్తయ్యాక చుట్టుపక్కల ఆలయాల దర్శనం కోసం వెళ్తుండగా, అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ముందుగా వెళుతున్న ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేస్తూ వీరి వాహనం ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ముక్కుపచ్చలారని ఆ చిన్నారి(6నెలలు) మృత్యువాత పడ్డాడు. అదే విధంగా మరో ముగ్గురు మహిళలు కూడా దుర్మరణం చెందడంతో ఆ కుటుంబం రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. (ఆంధ్రజ్యోతి, మోత్కూరు) ● వివరాలు ప్రధాన సంచికలో..

వైద్యులు సమయపాలన పాటించాలి

● జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్

కొండమల్లేపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వైద్యులు సమయపాలన పాటిస్తూ ఆస్పత్రికి వచ్చే వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. దేవరకొండ డివిజన్‌లోని 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి కొండమల్లేపల్లి పీహెచ్‌సీలో నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యాధికారులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. రోగులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి, ప్రజల్లో గౌరవం పెంచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇండికేటర్, ఎంసీహెచ్, ఆర్ఐ, ఎన్‌సీడీ, సీడీఆర్‌లపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో దేవరకొండ ఉప వైద్యాధికారి కేశ రవి, కృష్ణకుమారి, అరుంధతి, పద్మజ, మెడికల్ ఆఫీసర్ ఉషారాణి తదితరులున్నారు.

నిలిచిన మూసీ నీటి విడుదల

కేతేపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మూసీ ఆయకట్టుకు తొలి విడత సాగునీటి విడుదలను అధికారులు గురువారం నిలిపివేశారు. మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టులో యాసంగి పంట సాగుకు వంద రోజులపాటు సాగు నీటిని విడుదల చేయాలని నిర్ణయించిన అధికారులు గత డిసెంబరు 21నుంచి మొదటి తడి నీటిని విడుదల చేస్తున్నారు. మొదటి విడత నీటి విడుదలకు నిర్ణయించిన 25రోజుల గడువు ముగియడంతో ఆయకట్టుకు సాగునీటి విడుదలను అధికారులు గురువారం నిలిపివేశారు. మొదటి విడత నీటి విడుదల నాడు ప్రాజెక్టు నీటిమట్టం 644.10 అడుగులుగా ఉండగా, మొదటి తడి నీటి విడుదల నిలిపివేసే నాటికి ప్రాజెక్టు నీటిమట్టం దాదాపు నాలుగు అడుగుల మేర తగ్గి 640.45అడుగులుగా ఉంది. 10రోజుల విరామం తర్వాత రెండో విడత సాగు నీటిని ఈ నెల 26నుంచి విడుదల చేయనున్నారు.



మూసీ కుడి ప్రధాన కాల్వలో నిలిచిపోయిన నీటి విడుదల

సీఎంఆర్

అప్పగించని మిల్లర్లపై చర్యలు

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను సకాలంలో చెల్లించని మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని, సదరు మిల్లులను బ్లాక్ లిస్టులో ఉంచుతామని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం ఆయన ఛాంబర్‌లో రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గత యాసంగి సీఎంఆర్‌ను ఈనెల 25లోగా వందశాతం చెల్లించాలన్నారు. యాసంగిలో 3,26,099 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లు అప్పగించామని, అందుకు 2,21,747 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ చెల్లించాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 2,18,092 మెట్రిక్ టన్నులు మాత్రమే చెల్లించారన్నారు. మిగిలిన 19,856 మెట్రిక్ టన్నులు ఈనెల 25 లోగా అప్పగించాలని ఆదేశించారు. ఈ ఏడాది వానాకాలం సీఎంఆర్‌ను నిర్దేశించిన సమయంలోగా మిల్లర్లు చెల్లించాలని ఆదేశించారు. లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆ ఇంట్లో అందరూ వైద్యులే

● ముప్పా రామారావు ఇంట్లో ఆరుగురు వైద్యులు ● భార్య, కుమారుడు, కోడళ్లు సహా

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)



ముప్పా రామారావు, జీవనజ్యోతి

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైంది. ఎంతోమందిని ఆరోగ్యపరమైన కష్టాల నుంచి రక్షించే బాధ్యతను వారు నిర్వర్తిస్తుంటారు. అలాంటి వైద్యవృత్తిలో కుటుంబంలో ఒకరో ఇద్దరో ఉంటారు. కానీ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ ముప్పా రామారావు, డాక్టర్ ముప్పా జీవనజ్యోతి దంపతుల ఇంట్లో అందరూ వైద్యులే. పట్టణంలో జ్యోతి హస్పిటల్‌ను నిర్వహిస్తూ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అన్నిరకాల వైద్యసేవలను అందిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, కోడళ్లు కాగా వారు కూడా వైద్యులుగా రాణిస్తున్నారు. ముప్పా రామారావు డీఎన్‌బీ జనరల్ సర్జన్‌తో పాటు లాప్రోస్కోపిక్ ఆపరేషన్ నిపుణులుగా పేరొందారు. అదేవిధంగా జీవనజ్యోతి స్త్రీల ప్రత్యేక వైద్యనిపుణురాలు, ఇన్‌ఫర్టిలిటీ స్పెషలిస్ట్ కూడా. పెద్దకుమారుడు ముప్పా శ్రీహర్ష ఎంఎస్ గోల్డ్ మెడలిస్ట్. మినిమల్ ఆక్సిస్ సర్జన్, గ్యాస్ట్రోఇంటస్టైనల్, బేరియాట్రిక్, అడ్వాన్స్‌డ్ లాప్రోస్కోపిక్ అండ్ రొబొటిక్ సర్జన్‌గా సేవలు అందిస్తున్నారు. ఆయన భార్య అమూల్య నాగులపల్లి ఎంబీబీఎస్ డీజీవో సంతాన సాఫల్య సూపర్ స్పెషలిస్ట్. పునరుత్పత్తి ఎండోక్రైనాలజిస్ట్, లాప్రోస్కోపిక్ సర్జన్‌గా సేవలందిస్తున్నారు. రెండో కుమారుడు పృథ్వి ఎంబీబీఎస్, ఎండీ, అదేవిధంగా శ్రావ్య ఎంబీబీఎస్, ఎండీ, డీఎన్‌బీ, రేడియాలజిస్ట్‌గా చేస్తున్నారు.



శ్రీహర్ష-అమూల్య దంపతులు



పృథ్వి, శ్రావ్యదంపతులు

మెరుగైన సమాజం కోసం

1989లో మిర్యాలగూడ పట్టణంలో జ్యోతి హస్పిటల్ ప్రారంభించారు. మొట్టమొదటి బ్లడ్‌బ్యాంకును ఏర్పాటుచేశారు. ఇదిలా ఉండగా మూఢనమ్మకాల నిర్మూలనపై కళా జాతాలతో కలిసి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. 12 బృందాలతో జనవిజ్ఞాన వేదిక ద్వారా సైన్స్‌పై, శాస్త్రీయ విజ్ఞానంపై ప్రజల్లో ఆసక్తిని పెంపొందిస్తున్నారు. రామారావు వైద్యంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

రోగులకు ప్రయాస లేకుండా చేయాలనేదే సంకల్పం

మిర్యాలగూడ పరిసర ప్రజలకు అన్నిరకాల వైద్యసేవలు అందుబాటులోకి తేవాలనేది లక్ష్యం. బ్లడ్‌బ్యాంకు నిర్వహణ ఆర్థిక భారమైనప్పటికీ అత్యవసర సమయాల్లో రక్తం అందక చనిపోకూడదన్నదే నా ఆలోచన. కుమారులు, కోడళ్లు కాకుండా అన్నివిభాగాల స్పెషలిస్ట్‌లతో ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తా. ప్రజలకు ప్రాణం పోయడంలోనే నాకు తృప్తి.

ముప్పా రామారావు, వైద్యులు



అరచేతిలో 'ఉపాధి' సమాచారం

● కూలీలకు అందుబాటులో యాప్ ● చెల్లింపుల్లో పారదర్శకత

(ఆంధ్రజ్యోతి-భువనగిరి రూరల్)



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పారదర్శకతను పెంచేలా కేంద్ర ప్రభుత్వం యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఉపాధి కూలీలకు సహాయకారిగా దీనిని రూపొందించారు. ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు లేకుండా పూర్తిగా పారదర్శకత ఉండేలా నూతన సంస్కరణలో భాగంగా ఈ యాప్‌ను ఏర్పాటుచేశారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్(ఎన్‌ఎంఎంఎస్) యాప్‌ను కూలీలకు సులభంగా సమాచారం అందేలా తీర్చిదిద్దారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు విస్తరించి ఉండగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 93,675 జాబ్‌కార్డులకు 1,37,262 మంది కూలీలు పనులు చేసుకుంటున్నారు.

కూలీల వేతనాల దుర్వినియోగానికి చెక్

ఉపాధి కూలీలకు రెండు, మూడు బ్యాంకు ఖాతాలు ఉండడంతో ఏ ఖాతాలో కూలీ డబ్బులు జమవుతున్నాయో తెలియడం లేదు. వారికి వేతనాలు రావడం లేదని, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వారు ఎంత పనిచేశారో తెలిసేది కాదు. ఉపాధిహామీ పని సిబ్బంది రాసిందే పని, వచ్చిందే వేతనం అన్న చందంగా ఉండేది. కానీ వారు ఎంత పనిచేశారో ఈ యాప్ ద్వారా కూలీలకు తెలుస్తుంది. తద్వారా తమకు ఎంత వేతనం వస్తుందో ముందే ఓ అంచనాకు రావచ్చు.

సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ ఇలా

స్మార్ట్‌ఫోన్‌లోని ప్లేస్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంది. అందులో ఆరు రకాల ఆప్షన్లు ఉంటాయి. మొదటి ఆప్షన్ నొక్కగానే రాష్ట్ర, జిల్లా, బ్లాక్, పంచాయతీ, గ్రామం, ఫ్యామిలీ ఐడీ వివరాలను నింపితే పూర్తివివరాలు వస్తాయి. కూలీలు ఉపాధి హామీ జాబ్‌కార్డు ఎంటర్ చేయగానే కూలీకి సంబంధించిన వివరాలు కనిపిస్తాయి. జాబ్ కార్డులో కుటుంబ సభ్యుల వివరాలు ఉంటాయి. అటెండెన్స్ ఆప్షన్‌ను ఎంచుకోవడంతో ఏ ఆర్థిక సంవత్సరంలో ఎంత పనిచేశారో. ఎన్ని రోజులు పనులు మిగిలిపోయాయి అనే వివరాలు కనిపిస్తాయి. దీనిని బట్టి ఆర్థిక సంవత్సరంలో చేయాల్సిన పనిదినాలు కనిపిస్తాయి. పేమెంట్ ఆప్షన్‌లోకి వెళ్లి పేరు మీద క్లిక్‌చేయగానే ఎన్ని రోజులు, ఎక్కడ పని చేశారో, కూలి ఎంత, ఏ బ్యాంకులో జమ చేశారో అనే వివరాలు కనిపిస్తాయి. ఉపాధి హామీ డబ్బులు జమ కాకుంటే సదరు కూలీ ఖాతాకు సంబంధించి ఆధార్ కార్డుతో వివరాలు కనిపిస్తాయి. దీంతో కూలీల వేతనాల దుర్వినియోగానికి చెక్ పెట్టే అవకాశం ఉంది.

బ్యాలెట్ బాక్సులు వచ్చేశాయ్

(5వ పేజీ తరువాయి)

సభ్యులకు 20 గుర్తులను ఎన్నికల సంఘం కేటయించింది. వీటితో పాటు నోటాను సైతం ముద్రించాల్సి ఉండగా, బ్యాలెట్ పత్రాలు రెండు రంగుల్లో ఉండనున్నాయి. సర్పంచ్‌కు పింక్, వార్డు సభ్యులకు తెలుపు రంగు పత్రాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇటీవల సౌత్‌సెంట్రల్ రైల్వే డివిజన్ ఎన్నికలకు జిల్లా నుంచి వెళ్లిన బ్యాలెట్ బాక్సులు తిరిగి జిల్లా కేంద్రానికి చేరాయి. గురువారం నల్లగొండ కలెక్టరేట్‌కు అవి రాగా, వీటిని సిబ్బంది గోదాముల్లో భద్రపరిచారు. దీంతో పాటు ఎన్నికలు సూచనలు తెలిపే పీవో హ్యాండ్‌బుక్‌లు సైతం ఇప్పటికే మండలాలకు చేరాయి.

ఎన్నికల గుర్తులు ఇలా

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యుల అభ్యర్థులకు 20 గుర్తులు కేటాయించారు. సర్పంచ్ అభ్యర్థులకు ఉంగరం, కత్తెర, ఫుట్‌బాల్, బ్యాట్, బ్యాడ్మింటన్ బ్యాట్, స్టంప్స్ లేడీస్ పర్స్, టీవీ రిమోట్, టూత్‌పేస్ట్, పాన్, చెత్తడబ్బా, బెండకాయ, కొబ్బరి చెట్టు, వజ్రం, నల్లబోర్డు, బకెట్, డోర్ హ్యాండిల్, చేతికర్ర, మంచం, బిస్కెట్, వేణువు, జల్లెడ, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, పడవ, చైన్, చెప్పులు, గాలిబుడగ వంటివి ఉన్నాయి. వార్డు సభ్యులకు సంబంధించి పొయ్యి, స్టూల్, బీరువా, గ్యాస్ సిలెండర్, గౌన్, ఈల, కుండ, గరాట, ముకుడు, డిష్ యాంటినా, ఐస్క్రీమ్, గాజు గ్లాస్, పోస్టుడబ్బా, కవర్, కటింగ్ ప్లేయర్, హాకీ, కర్రబంతి, నైక్‌టై, విద్యుత్ స్తంభం, షటిల్ గుర్తులు కేటాయించారు.

స్కాన్ చేయండి..అభిప్రాయం చెప్పండి

● నూతన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన తెలంగాణ పోలీసు శాఖ

● అభిప్రాయాలకు, మార్పులకు, ఫిర్యాదులకు క్యూఆర్ కోడ్

(ఆంధ్రజ్యోతి-భువనగిరి టౌన్)



సేవలు, సాయం, పరిష్కారం కోసం చాలామంది ఏదో ఒక సందర్భంలో పోలీస్‌స్టేషన్లను సందర్శిస్తుంటారు. అయితే కొన్నిచోట్ల బాధితులకు ఆశించిన స్థాయిలో సహాయసహకారాలు, న్యాయం లభిస్తుండగా మరికొన్ని స్టేషన్లలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఉంటున్నాయి. అలాగే కొద్దిమంది పోలీస్ సిబ్బందితో సహా అధికారుల వరకు బాధితుల ఫిర్యాదులను బాధ్యతాయుతంగా స్వీకరిస్తుండటంతో పాటు మర్యాదగా మాట్లాడటం సమస్యలను సానుకూలంగా వింటూ పరిష్కారంపై భరోసా కల్పిస్తున్నారు. మరికొందరు సిబ్బంది లేదా అధికారులు స్టేషన్‌కు వచ్చే నిస్సహాయులతో అవమానకరంగా మాట్లాడంతో పాటు పలు కారణాలతో ఆరోపణలు ఎదుర్కొంటున్నవారికే సాయం చేసేందుకు ఉత్సుకత చూపుతుంటారు. దీంతో న్యాయం జరిగిన వారు పోలీస్ సిబ్బంది, అధికారుల మంచితనాన్ని ప్రశంసించాలన్నా, మోసపోయినవారు ఫిర్యాదులు చేయాలనుకున్నా లేక మార్పులకోసం సూచనలు చేయాలనుకున్నా పోలీస్ శాఖలో ఇప్పటివరకు సరైన వేదిక లేదు. అయినప్పటికీ అధికారులకు నేరుగా లేదా రాతపూర్వకంగా అర్జీలు, ఫిర్యాదులు చేస్తే స్వీకరిస్తారో లేదో, స్వీకరించినా వ్యక్తిగతంగా ఏమైనా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమోనని అందరిలో అనుమానాలు ఉండేవి. దీంతో పోలీసు శాఖపై ప్రశంసలనైనా, విమర్శలనైనా తమలోనే దాచుకునేవారు. ఈ నేపథ్యంలో పోలీసులలో జవాబుదారితనం, మార్పులు లక్ష్యంగా తెలంగాణ పోలీస్ సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్‌కోడ్ అమల్లోకి తెచ్చింది. తెలంగాణ పోలీసు సేవలపై ప్రజల అభిప్రాయం, మేము మీ అభిప్రాయానికి విలువ ఇస్తాం, ట్యాగ్‌లైన్‌తో రూపొందించిన సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను పోలీసు ఉన్నతాధికారులు ఇటీవల విడుదల చేశారు. ప్రతీ పోలీస్‌స్టేషన్, ఆపై స్థాయి పోలీసుఅధికారుల కార్యాలయాల్లో ఈ పోస్టర్‌ను అందుబాటులో ఉంచారు. క్యూఆర్‌కోడ్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులతో పాటు నాణ్యమైన సలహాలు కూడా వస్తాయని పోలీసు అధికారులు భావిస్తున్నారు.

క్యూఆర్ కోడ్‌తో ఇలా...

సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ ద్వారా పోలీసు శాఖకు సూచనలు, సలహాలు, ఫిర్యాదులు ఇవ్వాలనుకునేవారు తమ స్మార్ట్‌ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి. స్కాన్ చేసిన వెంటనే ప్రత్యేక పేజీ తెరచుకుంటుంది. తెలుగు లేదా ఇంగ్లీషులో తమ వివరాలను నమోదు చేసిన అనంతరం ఐదు అంశాలపై అభిప్రాయాలను తెలిపే వీలుంటుంది. ఇందులో పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన దరఖాస్తు ఎఫ్ఐఆర్, పాస్‌పోర్ట్ ఈ-చలానా తదితర అంశాలపై తమ అభిప్రాయాలను తెలపవచ్చు. క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయాలు హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సర్వర్‌కు చేరుతాయి. అక్కడి నుంచి సంబంధిత అధికారులు ఆయా పోలీస్‌స్టేషన్లలో ఆరా తీసి వాస్తవాలను నిర్ధారించుకుని బాధితులకు న్యాయం చేస్తారు. విలువైన అభిప్రాయాలను, సూచనలను స్వీకరిస్తూ మార్పు కోసం ప్రయత్నిస్తారు. పోలీస్ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యం తేలితే చర్యలకు బాధ్యులను చేస్తారు.

ఉమ్మడి జిల్లాలో

రాచకొండ పోలీస్‌కమిషనరేట్ పరిధిలోని యాదాద్రిభువనగిరి జిల్లాలో యాదాద్రి జోన్ డీసీపీ కార్యాలయం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఎస్పీ కార్యాలయాలు, మూడు జిల్లాల్లో 10కి పైగా ఏసీపీ, డీఎస్పీ కార్యాలయాలు, 15వరకు సీఐ కార్యాలయాలు, 70వరకు పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. అన్నిస్థాయిల అధికారుల కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లలో సందర్శకుల గదుల్లో సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ అందుబాటులో ఉండనుంది. త్వరలోనే ప్రధాన కూడళ్లలోనూ క్యూఆర్‌కోడ్ పోస్టర్లను ఏర్పాటు చేయనున్నారు.

డీవైడర్‌ను ఢీకొని ఆటో డ్రైవర్ మృతి



అరవింద్(ఫైల్‌ఫొటో)

హుజూర్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణంలోని సుందరయ్యనగర్ కాలనీకి చెందిన కంటు అరవింద్(28) ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి మాధవరాయనిగూడెంలో నిర్వహిస్తున్న కబడ్డీపోటీలను తిలకించేందుకు ఆటోలో వెళ్తూ డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అరవింద్ తండ్రి హనుమంతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా అరవింద్ పుట్టిన ఆరు రోజులకే తల్లి వీరమ్మ చనిపోగా నాయనమ్మ పిట్టల లక్ష్మి పెంచి పెద్దచేసింది. అరవింద్ చనిపోవడంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

అన్నాచెల్లెలికి గాయాలు

గరిడేపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) :సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నాచెల్లెలికి గాయాలయ్యాయి. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన దేరంగుల సురేష్, అతడి చెల్లెలు యమున సంక్రాంతి పండుగకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లారు. గురువారం అక్కడి నుంచి స్వగ్రామానికి స్కూటీపై వస్తున్నారు. ఈ క్రమంలో గరిడేపల్లి శివారు అబ్బిరెడ్డిగూడెం వద్ద ఓ వాహనాన్ని వెనక నుంచి సురేష్, యమునల స్కూటీ బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వారిని 108వాహనంలో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. క్షతగాత్రుల బంధువు శివ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉద్యోగ నియామకమెప్పుడో?

● ఎస్జీటీ పోస్టింగ్ వెయిటింగ్

● 16 ఏళ్లుగా డీఎస్సీ అభ్యర్థుల గోస

● విద్యార్హత పత్రాలు సేకరించి నాలుగు నెలలు

● అభ్యర్థులకు తప్పని ఎదురుచూపులు

(ఆంధ్రజ్యోతి-భువనగిరి అర్బన్)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 డిసెంబరులో నిర్వహించిన మెగా డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్‌కు భరోసా ప్రశ్నార్థకమైంది. 16ఏళ్లు దాటినా ఎస్జీటీ ఉద్యోగాల కోసం మొక్కని దేవుడు లేడు, ఎక్కని మెట్లు లేవు. 2008 డీఎస్సీ నోటిఫికేషన్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కౌన్సెలింగ్ సమయంలో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం రద్దు పర్చింది. ఈ మేరకు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా తెలంగాణకు సంబంధించిన అభ్యర్థులను ఎస్జీటీ ఉద్యోగాల్లో నియమించే అంశాన్ని పరిశీలించాలని అత్యున్నత న్యాయస్థానం విద్యాశాఖను ఆదేశించింది. అభ్యర్థులు అప్పటినుంచి తమ ఉద్యోగాల కోసం వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతూ విద్యాశాఖ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన మూడు నెలల తర్వాత జీవో నెంబరు 28ద్వారా చిల్డ్రన్ సైకాలజీ సబ్జెక్టు ప్రాతిపాదికన ఉమ్మడి రాష్ట్రంలో 30శాతం కేవలం డీఈడీ అర్హులకు కేటాయించడాన్ని బీఈడీ అభ్యర్థులు వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో జీవోను రద్దు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 16ఏళ్ల క్రితం మిగిలిన 2,364 మంది బీఈడీ అభ్యర్థులకు తిరిగి 2024 సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 5 వరకు నిర్వహించిన కౌన్సెలింగ్‌లో 1,399మంది ఉన్నారు. అదేవిధంగా 2024 డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులను ఎస్జీటీలుగా నియమించగా ఉమ్మడి జిల్లాలో 163మంది (యాదాద్రిలో 30మంది) అభ్యర్థులు ఉన్నారు.

2017, 2022 సంవత్సరాల్లో వీరికి అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆయా తీర్పులను పట్టించుకోలేదు. 2021లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్కడి అభ్యర్థులను ఎస్జీటీ ఉద్యోగులుగా నియమిస్తే తెలంగాణ ప్రభుత్వం కూడా పరిశీలించాలని 2023ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు 2024 ఫిబ్రవరి 8న విడుదల చేసిన జీవో నంబరు 9ద్వారా ఎస్జీటీ ఉద్యోగాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది. అయితే ఆచరణలోకి రాలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం కోసం వారు ఎదురుచూస్తున్నారు.

కాగా, ఈ నెల 3న రాజధానిలోని ప్రజాభవన్‌లో అభ్యర్థులు ధర్నా చేశారు. గత ఏడాది మంత్రివర్గ ఆమోదంతో జీవో నంబరు 9న విడుదల చేసి ఫిబ్రవరితో ఏడాది కావస్తున్నా సమస్య పరిష్కారానికి నోచుకోవడంలేదు. రెండోసారి అర్హత పత్రాల పరిశీలన జరిపి సుమారు 4నెలలు గడిచింది. ఇతర ఉద్యోగాలకు కూడా ప్రయత్నం చేసుకోకుండా ప్రభుత్వం వద్దే ఒరిజినల్ సర్టిఫికెట్లు ఉండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్జీటీలుగా నియమించి తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని అభ్యర్థులు మొరపెట్టుకుంటున్నారు.

తీరని అన్యాయం జరుగుతోంది



తమకు, తమ కుటుంబాలకు 16 ఏళ్లుగా తీవ్ర అన్యాయం జరుగుతోంది. కోర్టు ఆదేశించినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. చరిత్రలో ఎక్కడా లేనివిధంగా రెండు పర్యాయాలు అర్హత ప్రతాలను పరిశీలన చేశారు. ప్రభుత్వం వద్దే ఆ ధ్రువపత్రాలు ఉన్నాయి. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం, నియామకాల కోసం ఎదురుచూస్తున్నాం.

మేకల సదానందం గౌడ్, గూడూరు, బీబీనగర్, యాదాద్రి జిల్లా

ప్రభుత్వ నిర్ణయం మేరకు చర్యలు



2008 డీఎస్సీ అభ్యర్థుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపడతాం. ఉమ్మడి జిల్లా స్థాయిలో నియామకం జరగాల్సి ఉంది. దాదాపు 10 రోజుల్లో అభ్యర్థుల నియామకం జరుగుతుండొచ్చు. అభ్యర్థుల ఎదురుచూపులకు తెర పడేందుకు ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ప్రక్రియ కొనసాగిస్తోంది.

సత్యనారాయణ, డీఈవో, యాదాద్రి జిల్లా

నెల గడిచినా అందని ధాన్యం బోనస్

(ఆంధ్రజ్యోతి-మోత్కూరు)



మద్దతు ధరతో కలిపి ఇస్తామన్న రూ.500 బోనస్ ధాన్యం విక్రయించి నెల రోజులైనా రైతుల ఖాతాల్లో జమకావడం లేదు. గత వానాకాలం సీజన్‌లో దొడ్డు ధాన్యానికి మార్కెట్‌లో ప్రభుత్వ మద్దతు ధర కన్నా క్వింటాకు రూ.మూడు, నాలుగు వందలు మాత్రమే తక్కువ ఉండటంతో ధాన్యం ఆరబెట్టి, తూర్పారపడితే ఆ మాత్రం ఖర్చు వస్తుందిలే, ఇబ్బందులు ఎందుకని చాలామంది రైతులు ప్రైవేటువ్యాపారులకే విక్రయించారు. కొందరు మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించినా కొందరు రైతులు మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. అయితే సన్న ధాన్యం విక్రయించి నెల రోజులు గడిచినా బోనస్ డబ్బులు మాత్రం కొందరికి రాలేదు. బోనస్ డబ్బుల కోసం రైతులు సింగిల్‌విండో, ఐకేపీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

ప్రభుత్వానికి విక్రయించిందే తక్కువ

యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో మోత్కూరు రైతు సేవా సహకారం సంఘం 39మంది రైతుల నుంచి 3,472 బస్తాలు (1388.80 క్వింటాళ్లు), ఐకేపీలో 14మంది రైతుల నుంచి 901 బస్తాలు(360.40 క్వింటాళ్లు) సన్న ధాన్యం కొనుగోలు చేశారు. అడ్డగూడూరు సింగిల్ విండో 146 మంది రైతుల నుంచి 14,599 బస్తాలు(5,839.60 క్వింటాళ్ల) సన్నధాన్యం కొనుగోలు చేశారు. ఇందులో కొందరు రైతులకు రూ.500 బోనస్ అందగా మరికొందరికి అందలేదు. మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన రైతు పైళ్ల వెంకట్‌రెడ్డి, మోత్కూరుకు చెందిన రైతులు దొంతరబోయిన రామలింగయ్య, కూరెల్ల రమేష్ తాము ధాన్యం విక్రయించి నెల రోజులు గడిచినా ఇంతవరకూ బోనస్ రాలేదని తెలిపారు. వెంకట్‌రెడ్డికి రూ.21వేలు, రామలింగయ్యకు రూ.13వేలు, రమేష్‌కు రూ.5,400 బోనస్ రావాలని తెలిపారు. తమకు బోనస్ డబ్బుల అందక వ్యవసాయ పెట్టుబడులకు అప్పులు తెచ్చామని, వాటికి వడ్డీ పెరుగుతుందని వాపోతున్నారు. ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తామంటేనే ప్రభుత్వానికి ధాన్యం విక్రయించామని, లేనిపక్షంలో ప్రైవేటు వ్యాపారులకు విక్రయించినా, బియ్యం చేసి విక్రయించుకున్నా ఈ పాటికి డబ్బు చేతికి వచ్చి అవసరాలకు ఉపయోగపడేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు రావాల్సిన బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

రూ.21వేలు బోనస్ రావాలి



నేను మోత్కూరు రైతు సేవాసహకార సంఘానికి గత డిసెంబరు 12న 108 బస్తాల (40 కిలోలవి) సన్నధాన్యం విక్రయించా. నా కుమారుడు వెంకట్‌రెడ్డి పేరున బిల్లు చేయించా. రైస్‌మిల్లరు మూడు బస్తాలు కోత విధించాడు. దాంతో సంఘం వారు 105 బస్తాలకు(42 క్వింటాళ్లకు) బిల్లు చేశారు. మద్దతు ధర క్వింటాలుకు రూ.2,320 చొప్పున డబ్బు వారం రోజుల్లోపే చెల్లించారు. క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ రూ.21 వేలు రావాల్సి ఉంది. నేటికీ రాలేదు. సింగిల్‌విండో కార్యాలయానికి వెళ్లి అడిగితే ప్రభుత్వం నేరుగా మీబ్యాంకు ఖాతాలోనే వేస్తుంది, మాకేమి తెలియదంటున్నారు. వెంటనే బోనస్ డబ్బు చెల్లించాలి.

పైళ్ల పాపిరెడ్డి, రైతు, ముశిపట్ల

బోనస్ రైతు ఖాతాలో జమవుతుంది

రైతులు విక్రయించిన ధాన్యానికి మద్దతు ధర ప్రకారం అయిన బిల్లుగాని, బోనస్‌గాని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. బోనస్ రాలేదని కొందరు రైతులు కార్యాలయానికి వచ్చి అడుగుతున్నారు. ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు పంపుతున్నందున ఎవరికి డబ్బులు వచ్చాయో, ఎవరికి రాలేదో మాకు తెలియడం లేదు.

కే వరలక్ష్మీ, సింగిల్‌విండో సీఈవో, మోత్కూరు

అప్పుల బాధతో మహిళా రైతు ఆత్మహత్య



చంద్రకళ(ఫైల్‌ఫొటో)

నల్లగొండ క్రైం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): అప్పులు తీర్చలేక మనస్తాపంతో ఓ మహిళా రైతు ఆత్మహత్య చేసుకుంది. నల్లగొండ జిల్లా మండల పరిధిలోని రాములబండలో ఈ సంఘటన జరిగింది. నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ మండలం రాములబండకు చెందిన ఆలకుంట్ల లింగరాజుకు అదే గ్రామానికి చెందిన చంద్రకళ (35) తో సుమారు 19 సంవత్సరాల క్రితం వివాహమైంది. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. లింగరాజు, చంద్రకళ దంపతులకు మూడున్నర ఎకరాల భూమి ఉంది. మొదట్లో భర్త వ్యవసాయం చేయగా అతను పొలాన్ని పట్టించుకోకుండా తిరుగుతుండటంతో భార్య చంద్రకళ సాగు పనులు చేయడం మొదలు పెట్టింది. కుటుంబ పోషణ నిమిత్తం రూ.2లక్షల వరకు అప్పులు చేశారు. మూడున్నర ఎకరాల భూమిలో వరి సాగు చేస్తూ జీవనం సాగిస్తుంది. వర్షాభావం కారణంగా సాగు చేసిన వరి నీరు లేక ఎండిపోతుండటంతో దానిని కాపాడుకునేందుకు సుమారు రూ.2లక్షల వరకు అప్పులు చేసి ఇటీవల మూడు బోర్లను వేసింది. అవి కూడా పడకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. బోర్లు పడకపోవడం, పంట ఎండిపోవడంతో మనస్తాపానికి గురైంది. అప్పులు తీర్చే మార్గం కనిపించక ఈ నెల 13వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను నల్లగొండలోని ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం చంద్రకళను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతురాలి సోదరి ఓర్సు నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

అంతర్రాష్ట్ర బైక్ దొంగ అరెస్ట్



మిర్యాలగూడలో విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు, వెనక ఇద్దరు నిందితులు(ముసుగులో)

మిర్యాలగూడ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగను నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. డీఎస్పీ రాజశేఖర్‌రాజు తన కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పాల్వాయి జంక్షన్ గ్రామానికి చెందిన శీలం నాగరాజు నెంబర్‌ప్లేట్ లేకుండా బుల్లెట్‌పై వస్తుండగా అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై ఫ్లైఓవర్ వంతెన వద్ద టూటౌన్ పోలీసులకు పట్టుబడ్డాడు. అతడి వద్ద ఉన్న బుల్లెట్ ఇంజన్ ఛాసిస్ నెంబర్లను తనిఖీచేయగా ఏపీ07డీజడ్ 7888 నెంబర్‌గా తేలిందని డీఎస్పీ తెలిపారు. దీంతో సదరు నిందితుడు నాగరాజును అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. రెండేళ్లుగా నాగరాజు ఏపీలోని నర్సారావుపేట, వినుకొండ, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ప్రాంతాల్లో తిరుగుతూ పార్క్ చేసిన ద్విచక్రవాహనాలను దొంగిలించి విక్రయానికి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నాడని తెలిపారు. నాగరాజు దొంగిలించిన వాహనాలను మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన మునుకుంట్ల కృష్ణకు తక్కువ ధరకు విక్రయించినట్లు తేలిందన్నారు. ఇప్పటివరకు ఐదు ద్విచక్రవాహనాలను చోరీ చేయగా, అందులో నాలుగు పల్సర్ ద్విచక్రవాహనాలను కృష్ణ విక్రయించినట్లు డీఎస్పీ తెలిపారు. పోలీసులకు పట్టుబడిన బుల్లెట్ వాహనం టూటౌన్ పరిధిలో దొంగిలించబడ్డ వాహనంగా గుర్తించామన్నారు. అదేవిధంగా నిందితుడు విక్రయించిన సుమారు రూ.6లక్షల విలువైన నాలుగు ద్విచక్రవాహనాలను ఇందిరమ్మకాలనీకి చెందిన కృష్ణ నుంచి స్వాధీనపర్చుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. నిందితులిద్దరిపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. కొన్నేళ్లుగా ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్న నిందితుడిని చాకచక్యంగా పట్టుకొని బైక్‌చోరీ కేసుల పరిష్కారానికి కృషి చేసిన టూటౌన్ సీఐ నాగార్జున, ఎస్ఐలు హరీష్‌రెడ్డి, రాంబాబు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పీసీలు బాలకృష్ణ, కళ్యాణ్, సాయిరెడ్డిలను డీఎస్పీ అభినందించారు.

భర్తను చంపిన భార్యలు రిమాండ్



సూర్యాపేటలో విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాజశేఖర్, వెనక ఇద్దరు నిందితులు(ముసుగులో)

చివ్వెంల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో ఈ నెల 13వ తేదీన భర్తను చంపిన ఇద్దరు భార్యలను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని గుర్రంతండాకు చెందిన రత్నావత్ సైదులునాయక్‌కు ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదట రమ్యను ప్రేమించి పెళ్లిచేసుకోగా, ఆమెకు ఇద్దరు కుమార్తెలు. ఆ తర్వాత ఆమె చెల్లెలు సుమలతను రెండో వివాహం చేసుకున్నాడు. ఆమెకు ఒక కుమారుడు పుట్టాడు. అందరూ కలిసి ఉమ్మడి కుటుంబంగానే ఉంటున్నారు. తరుచూ కుటుంబంలో గొడవలు జరుగుతుండేవని సీఐ తెలిపారు. ఈ నెల 12వ తేదీన జరిగిన గొడవల్లో రమ్య, సుమలత ఇద్దరూ కలిసి సైదులును రోకలిబండతో మోది హత్య చేసినట్లు సీఐ తెలిపాడు. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

బత్తాయి రైతుకు సాగు కష్టాలు

(5వ పేజీ తరువాయి)



వేరుకుళ్లు తెగులు సోకిన బత్తాయి చెట్టు

కత్తెర, సీజన్ కాయ కలిపి 11 నెలల వరకు చెట్టు పైనే ఉంటుంది. మంగుకు నెలకు రెండు సార్లు లెక్కన 22 సార్లు మందులు పిచికారీ చేయాల్సి రావడంతో ఒక్కో ఎకరాకు రూ.1,000 చొప్పున రూ.22వేల వరకు మంగు నల్లికి మందులు పిచికారీ చేయాల్సివస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో ప్రధానమైన సమస్య త్రిప్స్. ఇది గోధుమ వర్ణంలో ఉండి ఆకులపై చేరి రసం పీలుస్తోంది. మైక్రోస్కోప్‌లో మినహా కంటికి మాత్రం కనిపించదు. ఆకు పచ్చదనం కోల్పోయి పసుపు రంగులోకి మారి పేలవంగా మారుతోంది. సకాలంలో గుర్తించని పక్షంలో చెట్టు ఒడలిపోతుంది. ఆకులను డొప్పలుగా మార్చే నల్లి వ్యాప్తితో పాటు సొల్లు, పచ్చపాకురు, కాండం కుళ్లు తదితర తెగుళ్లు వస్తుండటంతో ఎకరానికి రూ.50వేల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ఎన్ని సస్యరక్షణ చేపట్టినా వాతావరణంలో మార్పులతో ఫలితం ఉండటం లేదనే నైరాశ్యం రైతుల్లో నెలకొంది.

కానరాని కత్తెర కాయ

ఈ ఏడాది గాలిలో తేమ శాతం పెరగడంతో పాటు తుపాన్‌ల ప్రభావం పంట దిగుబడులపై ప్రభావం చూపింది. బత్తాయిలో వేసవిలో కోతకు వచ్చే కత్తెర పంటకు మంచి ధర పలుకుతుంది. సెప్టెంబరు-అక్టోబరులో బత్తాయి చెట్టును వాడుకువదలి (బహర్ పద్ధతి) తరువాత నీటి తడులు ఇవ్వడం ద్వారా కత్తెర పంట వస్తుంది. ఈ కాయ వేసవిలో ఏప్రిల్-మే నెలలో కోతకు వస్తుంది. ఈ కాయకు మార్కెట్లో రూ.30 నుంచి రూ.45 వరకు ధర పలుకుతుంది. కత్తెర పంట వస్తే తప్ప రైతుకు సాగు గిట్టుబాటు కాదు. ఈ సారి కత్తెర పంట తోటల్లో ఆశించిన మేరకు రాలేదు. ఈ సమయంలో వరుస వరాలు కురిశాయి. చెట్లు వాడుకు రాలేదు. బత్తాయి ఎకరానికి కత్తెర, సీజన్ కలిపి ఏడాది కాలంలో 6 నుంచి 10టన్నుల వరకు దిగుబడి వస్తుంది. కాలం అనుకూలిస్తే కత్తెర కాయ ఎకరానికి కనీసం 2నుంచి 4టన్నులు వరకు రావాలి. ప్రస్తుతం కొన్ని తోటల్లో అసలు కత్తెర కాయ లేకపోగా కొన్నిటిలో ఎకరానికి ఒక టన్ను కాయ లేదని రైతులు చెబుతున్నారు.

సీజన్ నత్తనడక

బత్తాయిలో కత్తెర కాయ దిగుబడులు రాకపోయినా సీజన్‌లో వచ్చే కాయపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో రైతుల ఆశలు గల్లంతయ్యాయి. డిసెంబరు-జనవరిలో వాడుకు వదిలి నీటి తడి ఇవ్వడంతో సీజన్ కాయ వస్తుంది. ఉష్ణోగ్రతలు పడిపోవడం, మంచు కురవడంతో పాటు చలి తీవ్ర రూపం దాల్చడంతో పూత సరిగా రాలేదు. లేత తోటలు 6 నుంచి 12 ఏళ్ల తోటల్లో 50శాతం పూత వచ్చినా ముదురు తోటలు 13 నుంచి 20 ఏళ్ల తోటల్లో పది శాతం పూత రాలేదని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది బత్తాయిలో దిగుబడులు పూర్తిగా పడిపోయాయి. కనీసం పెట్టుబడులు వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు.

ధర పతనం

కొన్నేళ్లుగా బత్తాయి ధరలు భారీగా పతనమవుతున్నాయి. కత్తెర పంటకు ధర ఉంటున్నా, దిగుబడులు రావడం లేదు. సీజన్ కాయ (ఆగస్టు-అక్టోబరు కోతకు వచ్చేది)కొంత మేరకు వచ్చినా టన్నుకు రూ.10వేల నుంచి రూ.25వేలకు మించి ధర పలకలేదు. సీజన్ కాయకు పెట్టుబడి భారీగా ఉంటుంది. ఎకరానికి కనీసం రూ.20వేల నుంచి రూ.30వేల వరకు ఆదాయం రాకపోవడంతో సాగులో నష్టం వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తోటల తొలగింపు

బత్తాయి సాగులో నష్టాలు వస్తుండటంతో ముదురు తోటలను రైతులు తొలగిస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. దశాబ్ద కాలం క్రితం నల్లగొండ మండలం ముషంపల్లి, నిడమనూరు మండలం గుంటిపల్లి గ్రామాలు బత్తాయి సాగులో ప్రథమంగా ఉండేవి. సాగు భారం కావడంతో ఈ గ్రామాల్లో పూర్తిస్థాయిలో తోటలు తొలగించారు. వరద కాల్వల ఏర్పాటుతో సాగు నీరు పుష్కలంగా వస్తుండటంతో చాలా ప్రాంతాల్లో వరి సాగు చేస్తున్నారు. కొత్తగా బత్తాయి పంట సాగుకు రైతులు ఆసక్తి చూపడం లేదు.

ఆదరణ కరువు

ప్రభుత్వం నుంచి బత్తాయి సాగుకు ఆదరణ కరువైందని రైతులు చెబుతున్నారు. నాణ్యమైన మొక్కలు సరఫరా చేసే నర్సరీలు ఏర్పాటు చేయకపోవడం, ఎరువులు తదితర పరికరాలకు ఎటువంటి ప్రోత్సాహకాలు లేకపోవడంతో రైతులు బత్తాయి సాగుకు ఆసక్తి చూపడం లేదు. తెగుళ్ల వ్యాప్తిపై అవగహన కల్పించడంలో హార్టికల్చర్ అధికారులు వైఫల్యం కూడా ఉందని, స్థానికంగా మార్కెట్ ఏర్పాటు చేయకపోవడం, ధరలపై ప్రభుత్వ నియంత్రణ లేక క్రయ విక్రయాలు దళారుల చేతిలోకి వెళ్లడంతో నష్టం వాటిల్లుతోందని రైతులు వాపోతున్నారు.

సర్వేల సందడి

(5వ పేజీ తరువాయి)

రెవెన్యూ అధికారి ఉంటారు. ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ శాఖ శాఖ నుంచి ఆయా గ్రామాలకు చెందిన మ్యాప్‌లతో పాటు డీటీసీపీ, పంచాయతీ అధికారుల నుంచి వెంచర్లు, ఇటుక బట్టీలు, నివాస స్థలంగా మారిన భూముల వివరాలు ఇప్పటికే అధికారులు సేకరించారు. వారి వద్ద ఉన్న సమాచారం మేరకు ప్రాజెక్టుల కింద పరిహారాలు పొందిన భూములు, కాల్వల కింద కోల్పోయిన భూములు, పట్టాలు ఉన్నా సాగు యోగ్యం కాని భూముల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. సర్వేకు వెళ్లిన గ్రామాల్లో గ్రామస్థుల ద్వారా, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వివరాలు సేకరించి సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా చెల్లించకుండా జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా తొలి రోజు నిర్వహించిన సర్వేను ఉమ్మడి జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో తనిఖీచేశారు.

భూములు, కొత్త రేషన్ కార్డుల కోసం

రైతు భరోసా పథకానికి సంబంధించి భూభారతి ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న వివరాల ఆధారంగా సర్వే మొదలైంది. భూభారతిలోని జాబితా ద్వారా గ్రామాల్లో గుర్తించిన వ్యవసాయేతర భూములైన నాలా లేఅవుట్‌లు, ఫ్యాక్టరీలు, ఇళ్లు, మైనింగ్, రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు ఉన్న భూములు సర్వే సందర్భంగా నమోదు చేస్తున్నారు. తప్పులు లేకుండా రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి మండల స్థాయిలో వ్యవసాయ అధికారులకు, రెవెన్యూ అధికారులకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయానికి యోగ్యం కాని భూములు ఒకటికి రెండు సార్లు పరిశీలించి పక్కాగా జాబితా రూపొందించనున్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు కూడా ఈ నెల 26న పంపిణీ చేయనుంది. కొద్ది రోజుల క్రితం ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా రేషన్ కార్డులేని వివరాలను నాడు సేకరించారు. వాటిని కూడా సర్వే సందర్భంగా లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు నిర్ణయించారు. ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 10.07లక్షలకు పైగా ఆహారభద్రత కార్డులు ఉండగా, 29,82,694 మంది లబ్ధిదారులు ఉన్నారు. అందుకు ప్రతి నెలా 19వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. మరో 50వేల కార్డులు కొత్తగా వచ్చే అవకాశాలుఉన్నాయి. ఇప్పటికే అధికారులు దరఖాస్తుల పరిశీలన పూర్తిచేశారు. ప్రతి పథకానికీ రేషన్‌కార్డు ప్రమాణికం కావడంతో పేదలు వీటికోసం ఎదురు చూస్తున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని వారి జాబ్‌కార్డు ఆధారంగా తీసుకొని కూలీలకు ఏటా రూ.12వేలు చెల్లించనుంది. మొదటి విడతగా రూ.6వేలు, రెండో విడతగా రూ.6వేలు చెల్లిస్తారా? లేక ఒకేసారి రూ.12వేలు ఇస్తారా? అనేది నిర్ణయించాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలో 3.50లక్షలకు పైగా కౌలు రైతులు ఉండగా, కూలీలు ఎంతమంది అనేది లెక్కతేలుస్తున్నారు.

ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు

ఉమ్మడి జిల్లాకు తొలి విడతలో 42వేల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయనుంది. ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొత్తం 12 నియోజకవర్గాలకు 42వేల ఇళ్లు మంజూరు చేయనున్నారు. దీంతో నిరుపేదల సొంతింటి కల నెరవేరనుంది. లబ్ధిదారులు 400 చదరపు అడుగుల స్థలంలో ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం సహాయం అందించనుంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను నియమించి దరఖాస్తులను పరిశీలించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,740 గ్రామ పంచాయతీలు ఉండగా, నల్లగొండ జిల్లాలో 844, సూర్యాపేట జిల్లాలో 475, యాదాద్రి జిల్లాలో 421 పంచాయతీలు ఉన్నాయి. మూడు జిల్లాలో 19 మునిసిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటికే దరఖాస్తుల పరిశీలన పూర్తికావడంతో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వివరాల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. మరో ఐదు రోజుల పాటు సర్వే జరుగుతుండటంతో వీరందరి జాబితాను సిద్ధం చేసి గ్రామసభల్లో ప్రవేశపెట్టనున్నారు. గ్రామసభల్లో ఆమోదం తరువాత ఆ జాబితాను ప్రభుత్వానికి నివేదిస్తారు.

అర్హత ఉన్నా.. అవకాశమేదీ?

● ఐదేళ్ల నుంచి కొత్తగా దరఖాస్తులు తీసుకోని కేంద్ర ప్రభుత్వం ● ఉన్న లబ్ధిదారుల్లో కోత ● పాస్ పుస్తకం ఉన్నా అవకాశం లేక రైతుల నిరాశ ● సాయం పెంచినా అవకాశం లేదు

మోత్కూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో లబ్ధిదారులకు(రైతులకు) ఇప్పుడు ఏడాదికి ఇస్తున్న రూ.6వేలను రూ.10 వేలకు పెంచుతున్నట్టు ప్రధాని మోదీ ఇటీవల ఎక్స్‌లో ప్రకటించారు. ఈ నిధులను ఫిబ్రవరిలో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్‌లో కేటాయిస్తారం టున్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.6వేలను విడతకు రూ.2వేల చొప్పున ఏడాదిలో మూడు విడతలుగా ఇస్తున్నారు. రూ.10వేలకు పెంచితే ఒకసారి రూ.4వేలు ఇచ్చి, మిగతా రెండు విడతలు రూ.3వేల చొప్పున ఇస్తారా లేక మూడు మాసాలకోసారి రూ.2,500 చొప్పున నాలుగు విడతలుగా ఇస్తారా అన్న చర్చ సాగుతోంది. వివిధ కారణాలతో ఇప్పటికే ఉన్న లబ్ధిదారుల్లో కోత పెడుతున్నారు. కొత్తవారికి అవకాశం ఇవ్వకపోవడంతో 2019 జనవరి 31వ తేదీ తర్వాత పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు నిరాశ చెందుతున్నారు.

ఉన్న లబ్ధిదారుల్లోనే కోత..

పీఎం కిసాన్ పథకంలో పాత లబ్ధిదారుల్లో కోత పెడుతున్నారే తప్ప కొత్తవారికి అవకాశం ఇవ్వడం లేదని రైతులు పేర్కొంటున్నారు. నల్లగొండ జిల్లాలో గతంలో పీఎం కిసాన్ పథకంలో లబ్ధిదారులుగా 1.82లక్షల మంది రైతులు ఉండగా వివిధ కారణాలతో సుమారు 59వేల మంది రైతులను పథకం నుంచి తొలగించారు. ఇప్పుడు 1.23 లక్షల మంది రైతులు మాత్రమే లబ్ధిపొందుతున్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారుల ఎంపికకు 31-01-2019 కటాఫ్ డేట్ పెట్టి అప్పటి వరకు పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న సన్న, చిన్నకారు రైతులను లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. 2018-19లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తెచ్చి కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చింది. కొత్త పాస్ పుస్తకాల జారీ సందర్భంగా పలు తప్పులు దొర్లాయి. వాటిని సవరింపజేసి తీసుకోవడంలో జాప్యం జరిగి పలువురు రైతులకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కటాఫ్ డేట్ లోపు పాసు పుస్తకాలు అందలేదు. రెండు, మూడు మాసాలు ఆలస్యంగా వచ్చిన వారికి కూడా అర్హత ఉన్నా పీఎం కిసాన్ సాయం అందకుండా పోయింది. పీఎం కిసాన్ పథకం ప్రారంభమై ఐదేళ్లు గడిచింది. ఈ ఐదేళ్ల కాలంలో సమస్యలతో ఆగిన పాస్ పుస్తకాలు సమస్య పరిష్కారమై రైతుల చేతికి వచ్చాయి. కొందరు వ్యవసాయ కూలీలు ఎకరం, రెండెకరాలు కొనుక్కొని పట్టాదారు పాసు పుస్తకాలు పొందారు. అలాంటి వారికి పీఎం కిసాన్ సాయం పొందడానికి అర్హత ఉన్నా ప్రభుత్వం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇవ్వక పోవడంతో వారికి పీఎం కిసాన్ సాయం అందడం లేదు. రైతుబంధు కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో కొత్తవారి నుంచి దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించేది. దీంతో భూములు విక్రయించిన వారికి రైతుబంధు నిలిచిపోయి కొత్తగా కొనుక్కున్న రైతుకు రైతుబంధు వచ్చేది. కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కసారి కూడా కొత్తవారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశమివ్వలేదు. దీంతో అర్హత ఉన్నా తమకు పీఎం కిసాన్ సాయం అందక నష్టపోతున్నామని ఆలస్యంగా పట్టాదారు పాసు పుస్తకాలు అందుకున్న రైతులు, కొత్తగా భూములు కొనుక్కున్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఉమ్మడి జిల్లాలో 3,67,735 మంది లబ్ధిదారులు

యాదాద్రిభువనగిరి జిల్లాలో 87,432 మంది, నల్లగొండ జిల్లాలో 1,23,789 మంది, సూర్యాపేట జిల్లాలో 1,56,514 మంది రైతులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 3,67,735 మంది రైతులు పీఎం కిసాన్ యోజనలో లబ్ధిదారులుగా ఉన్నారు.

కొత్తగా దరఖాస్తులు తీసుకోవడం లేదని చెబుతున్నారు



నాకు మోత్కూరులో సర్వే 966ఇలో ఒక ఎకరం వ్యవసాయ భూమి ఉంది. 31-05-2019న పట్టాదారు పాస్‌పుస్తకం వచ్చింది. పీఎం కిసాన్ సాయం అందడం లేదు. ఎప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు వెళ్లి అడిగినా పీఎం కిసాన్ పథకానికి కొత్తగా దరఖాస్తులు తీసుకోవడం లేదని చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో నాకు ఆలస్యంగా పాస్ పుస్తకం వచ్చింది. అందువల్ల నాకు కేంద్ర ప్రభుత్వ సాయం అందక నష్టపోతున్నాను. నాలాంటి కొత్తవారి నుంచి దరఖాస్తులు తీసుకుని పీఎం కిసాన్ సాయం అందించాలి.

● దొడ్ల, ముత్తయ్య, రైతు, మోత్కూరు

అర్హత ఉన్న రైతులందరికీ వర్తింపజేయాలి



కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ప్రారంభించి ఐదేళ్లు గడిచింది. పథకం ప్రారంభంలో తప్ప మళ్లీ రైతుల నుంచి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు తీసుకోలేదు. 2019లో పథకం ప్రారంభించినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాస్‌పుస్తకాలు ఇవ్వడంతో చాలామంది రైతులకు సకాలంలో పాస్‌పుస్తకాలు అందలేదు. ఈ ఐదేళ్లలో పలువురు వ్యవ సాయ కూలీలు ఎకరమో, రెండెకరాలో కొనుక్కున్నారు. వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చాయి. కొన్ని సమష్టి కుటుంబాలు విడిపోయి వేరయ్యాయి. భూములు పంచుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అర్హులైన నూతన రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుని పీఎం కిసాన్ పథకం వర్తింపజేయాలి.

● పేలపూడి వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్, మోత్కూరు

పీఎం కిసాన్ సాయం పెంపుపై ఎలాంటి ఆదేశాలు లేవు

రైతులకు ప్రధాని మోదీ పీఎం కిసాన్ సాయం రూ.ఆరు వేల నుంచి రూ.పది వేలకు పెంచుతున్నారని పత్రికల్లో, సోషల్ మీడియాలో చూడటమే తప్ప ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేవు.

● గోపాల్, డీఏవో, యాదాద్రి భువనగిరి జిల్లా.

2019 ఫిబ్రవరిలో పథకం ప్రారంభం

వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదన్న రైతుల డిమాండ్ మేరకు రైతులకు చేయూత నివ్వడానికి 2018లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం ప్రవేశపెట్టి పెట్టుబడి సాయంగా మొదట ఏడాదికి (రెండు పంటలకు) ఎకరాకు రూ.8వేలు అందించింది. 2019-20లో పెట్టుబడి సాయాన్ని రూ.10వేలకు పెంచింది. కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరిలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని ప్రారంభించింది. సన్న, చిన్నకారు రైతులకు మాత్రమే ఏడాదికి మూడు విడతలుగా ఒక్కో విడత రూ.2వేల చొప్పున రూ.6వేలు ఆర్థిక సాయం అందించింది. రైతులకు ఐదెకరాల లోపు ఎంత భూమి ఉన్నా ఏడాదికి రూ.6వేలు ఇస్తుంది. ఇందులో ఆదాయ పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్లు, జడ్పీ చైర్మన్లు, మాజీలు లాంటి అధిక ఆదాయ వర్గాల రైతులను ఈ పథకం నుంచి మినాహాయించారు. ఇప్పటికే 18విడతలుగా పీఎం సమ్మాన్ నిధి యోజన నిధులు రైతులకు అందాయి. 19వ విడత కోసం రైతులు ఎదురు చూస్తుండగా ప్రధాని మోదీ రైతులకు నూతన (2025) సంవత్సర కానుకగా పీఎం కిసాన్ సాయాన్ని రూ.10వేలకు పెంచుతున్నట్టు ప్రకటించారు. పెంచిన సాయాన్ని 19వ విడత నుంచే అమలు చేస్తారా లేక బడ్జెట్ సమావేశాల అనంతరం 20వ విడత నుంచి అమలు చేస్తారా అనేది తేలాల్సిఉంది.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

భువనగిరి అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రంలో నిత్య కైంకర్యాలు పాంచారాత్రగమశాస్త్ర రీతిలో గురువారం వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ నైరుతి దిశలో అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు, వజ్రవైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించారు. అర్చకులు గజవాహన సేవలో తీర్చిదిద్ది వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం చేపట్టారు. ఉత్సవమూర్తులను కల్యాణ మండపంలో అధిష్ఠింపజేసి, విశ్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణతంతు కొనసాగింది. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రాలు, ఆశీర్వచనం అందజేశారు. ముందుగా సుదర్శన శతక పఠనంతో హోమం పూజలు నిర్వహించారు. ప్రభాతవేళ గర్భాలయంలో స్వామి అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చక స్వాములు నిజాభిషేకం, నిత్యార్చనలు చేపట్టారు.



ప్రాకార మండపంలో నిత్యకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో జరిగాయి. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి నిత్య పూజలు, యాగశాలలో నిత్య రుద్రహవనం శైవాగమ పద్దతిలో నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 33,75,335ల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

సాగునీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

శాలిగౌరారం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సాగునీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం లోని అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పేజ్-1 ప్రతిపాదిత స్థలాన్ని గురువారం పరిశీలించారు. అయిటిపాముల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టు నుంచి శాలిగౌరారం మండలంలోని వల్లాల, పెర్కకొండారం గ్రామాల వరకు సాగునీరు అందించేందుకు రూ.101.62కోట్లతో పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి అయితే వల్లాల గ్రామంలో 1529 ఎకరాలు, పెర్కకొండారంలో 800ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. కాల్వల ద్వారా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుతో కాల్వల ద్వారా అమ్మనబోలు, ఎన్‌జీ కొత్తపల్లి నుంచి శాలిగౌరారం ప్రాజెక్టులోకి కూడా నీరు తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ శ్రీనివాస్, ఏఈ రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమరంరెడ్డి, మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు షేక్ ఇంతియాజ్ అహ్మద్, భూపతి మంగమ్మ వెంకన్న, బొడిగె వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్లు దేవరకొండ జయరాజు, పదాల రమేష్, గైగుళ్ల అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.



పైప్‌లైన్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామేల్

నాగార్జునసాగర్‌లో కైట్ ఫ్లయర్స్ సందడి

నాగార్జునసాగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను దేశ, విదేశాలకు చెందిన కైట్ ఫ్లయర్స్ సందడి చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ పతంగుల పండుగకు దేశంలోని 14రాష్ట్రాలకు చెందిన ఫ్లయర్స్‌తో పాటు పాటు సింగపూర్, మలేషియా, జపాన్, ఫ్రాన్స్, పోలాండ్, ఉక్రెయిన్, శ్రీలంక, కంబో డియా, వియత్నాం, ఇండోనేషియా, కెనడా, ఐర్లాండ్‌లతో పాటు మరో 20దేశాలకు చెందిన కైట్ ఫ్లయర్స్ హాజరయ్యారు. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ ఫెస్టివల్‌లో పాల్గొన్న వారంతా గురువారం సాగర్‌ను సందర్శించారు. ఇందులో భాగంగా బుద్ధవనానికి వచ్చిన వారికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన్, ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర ఘన స్వాగతం పలికారు. అనంతరం బుద్ధవనంలో స్థూప వనం, జాతక వనం, మహాస్థూపం, చరిత వనం, ఆశోక చక్రం తిలకించారు. తరువాత లాంచీలో జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు చేరుకున్నారు.

అక్కడ మ్యూజియం, సింహళీయం, బౌద్ధ మత స్థూపాలను, నమూనాలను తిలకించారు. బుద్ధవనం గురించి పవర్ పాయింట్ ప్రజేటేషన్ ద్వారా అధికారులు వారికి వివరించారు. నాగార్జునకొండ విశేషాలను పర్యాటక శాఖగైడ్ సత్యనారాయణ వివరించారు. వారి వెంట పర్యాటక శాఖ అధికారి లోకేష్ తదితరులు ఉన్నారు.



నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం సందర్శించిన కైట్ ఫ్లయర్స్

పల్లె వదిలి.. పట్నం వైపు

● హైదరాబాద్‌కు భారీగా తరలుతున్న వాహనాలు ● ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల చర్యలు



చౌటుప్పల్ పట్టణం నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న వాహనాలు

బీబీనగర్, చౌటుప్పల్ టౌన్, చౌటుప్పల్ రూరల్, కేతేపల్లి, కోదాడ రూరల్, చిట్యాల, జనవరి 16(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ కోసం కుటుంబ సభ్యులతో పట్నం విడిచి స్వగ్రామాలకు వెళ్లిన ప్రజలు తిరిగి పట్నం బాట పట్టారు. హైదరాబాద్-విజయవాడ 65వ నెంబరు జాతీయ రహదారిపై గురువారం వాహనాల రద్దీ కొనసాగుతోంది. హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లిన వారు బుధవారం రాత్రి నుంచే హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. బీబీనగర్ మండలం గూడూరు, చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగింది. గూడూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ దృష్ట్యా టోల్‌సిబ్బంది వాహనాలు నిలిచిపోకుండా క్రమ పద్ధతిన వాహనాలను టోల్‌గేట్లలోకి పంపిస్తూ ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

ద్విచక్ర వాహనదారులకు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు

ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారి సంఖ్య ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలకు గురికాకుండా పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మద్యం తాగిన శాతం ఎక్కువగా కనిపించిన వారిని నిలిపేస్తున్నారు. తక్కువ శాతం ఉన్న వారికి కౌన్సెలింగ్ చేసి జరిమానా వేసి పంపుతున్నారు. పంతంగి టోల్‌ప్లాజా వద్ద 16గేట్లు కాగా హైదరాబాద్ వైపు 12గేట్ల నుంచి విజయవాడ వైపు నాలుగు గేట్ల నుంచి అనుమతిస్తున్నారు. సాధారణ రోజుల్లో 20వేల వాహనాలు వెళుతుండగా, గురువారం అదనంగా 10వేల వాహనాలు వెళ్లాయి.

రద్దీకి అనుగుణంగా కౌంటర్లు

కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజాలోని 12టోల్ వసూలు కౌంటర్లలో వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు ఏడు కౌంటర్లు, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు 5కౌంటర్లు కేటాయించారు. టోల్ కౌంటర్లలోని ఫాస్టాగ్ స్కానర్లు వేగంగా పనిచేయడం, ఏదైనా స్కానర్ సక్రమంగా పనిచేయకుంటే అక్కడే ఉన్న సిబ్బంది స్టిక్ స్కానర్లతో ఫాస్టాగ్‌లను స్కాన్ చేస్తుండటంతో టోల్ కౌంటర్‌లోకి వచ్చిన వాహనం వచ్చినట్లు క్షణాల్లో వేగంగా ముందుకు కదిలి వెళుతోంది. సాధారణ రోజుల్లో 17వేల వాహనాలు వెళుతుండగా, గురువారం 50వేల వాహనాలు వెళ్లాయి. 65వ నెంబర్ జాతీయ రహదారిపై చిట్యాల శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద కంటైనర్ ఇరుక్కుని ట్రాఫిక్ భారీగా నిలిచింది.



కోదాడ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

బస్సులు లేక పడిగాపులు

సంక్రాంతి పండుగ సందర్భంగా తమ సొంతూర్లకు వెళ్ళి తిరిగి స్వస్థలాలకు వచ్చేందుకు కోదాడ బస్టాండ్‌కు వచ్చిన ప్రయాణికులకు బస్సులు లేకపోవడంతో పడిగాపులు కాశారు. ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్ కిక్కిరిసిపోయింది. హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేటకు సరిపడా బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు గంటల కొద్దీ బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోదాడతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా గురువారం ఉదయం పెద్దఎత్తున ప్రయాణికులు బస్టాండ్‌కు చేరుకున్నారు. సరిపడా బస్సులు ఏర్పాటు చేయలేదని వాపోయారు. హైదరాబాద్‌కు ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు కూడా బస్సులు లేవని వాపోయారు. సాధారణ రోజుల్లో కోదాడ నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు రూ.350కాగా, రూ.700నుంచి రూ.1000 చెల్లించి ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు.

2వేల మంది పోలీసులతో ట్రాఫిక్ సమస్యను నియంత్రించాం

సంక్రాంతి పండుగ నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో 2వేల మంది పోలీసులను నియమించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించామని రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద గురువారం రాత్రి ట్రాఫిక్‌ను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది, టోల్‌గేట్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆంధ్రప్రదేశ్ వైపు వాహనాలను మళ్లించడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తలేదని పేర్కొన్నారు. ఫాస్టాగ్, ట్రాఫిక్‌పై ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు సివిల్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, ఎస్‌వోటీ, స్పెషల్ బ్రాంచ్ పోలీసులను నియమించినట్లు తెలిపారు. ఆయన వెంట ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, సీఐ మన్మధ కుమార్, టోల్‌గేట్ మేనేజర్ సతీష్ యాదవ్, ట్రాఫిక్ సీఐ విజయ్‌మోహన్ ఉన్నారు.



పంతంగి టోల్‌గేట్ వద్ద ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

నత్తనడకన విస్తరణ పనులు

- నల్లగొండ పట్టణంలో సా..గుతున్న పనులు
- వాహనాల రాంగ్ రూట్ల రాకతో ఇబ్బందులు
- భయాందోళనలో పట్టణ ప్రజలు
- సకాలంలో పూర్తి చేయాలని వేడుకోలు

నల్లగొండ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతుండటంతో వాహనాలు ఇష్టానుసారంగా వెళ్తున్నాయి. వాహనాలు రాంగ్ రూట్ లో వస్తుండటంతో ప్రజలు భయంభయంగా వెళ్లాల్సి వస్తుంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న నేతాజీ విగ్రహం నుంచి గొల్లగూడెం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు ఎడతెగని జాప్యం జరుగుతుంది. అదేవిధంగా విద్యుత్‌శాఖ, ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం నుంచి నేతాజీ విగ్రహం వరకు రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. చాలా కాలం తర్వాత మొదలైన విస్తరణ, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి కాకపోవడంతో వాహనాల రాకపోకలు ఎక్కడ నుంచి పడితే అక్కడ నుంచి సాగుతున్నాయి. దీంతో ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే బస్టాండ్ దగ్గర ఉండటంతో ఆర్టీసీ డ్రైవర్లు కూడా ట్రాఫిక్స్ రూల్స్ పాటించకుండా వాహనాలను నడుపుతున్నారు. అదేవిధంగా ప్రైవేట్ వాహనదారులు ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో మొదలైన జంక్షన్లు, రోడ్డు విస్తరణ పనులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఆలస్యంగా సాగుతున్నాయి. మునిసిపల్ అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం వల్లే ఈ సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ నుంచి గొల్లగూడ వరకు రోడ్డు అంతా గుంతలమయంగా మారింది. మునిసిపల్, విద్యుత్‌శాఖ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల రోడ్డు విస్తరణకు మధ్యలో ఉన్న స్తంభాల తొలగింపు ఆలస్యమవుతుంది. దీంతో విస్తరణ పనులు ముందుకు సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవలే రోడ్డు విస్తరణ కోసం మట్టి తొలగింపుతో పాటు ఇతర పనులను చేపట్టారు. డ్రైనేజీ పనులు ఇప్పుడిప్పుడే మొదలు పెట్టినా వేగవంతంగా సాగడం లేదు.


నల్లగొండ బస్టాండ్ సమీపంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారి


రాంగ్ రూట్‌లో హైదరాబాద్ రోడ్డు వైపునకు వెళ్తున్న బస్సు

విస్తరణ పనులు సకాలంలో పూర్తి చేయాలి



అధికారులు రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలి. పట్టణంలో ట్రాఫిక్ పెరిగింది. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలి. రోడ్లు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల ప్రమాదాలు జరగడంతో పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. బస్టాండ్ వద్ద జంక్షన్ చుట్టూ పనులతో పాటు రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే పనులు పూర్తి చేయాలి.

● ఎన్.యాదయ్య, నల్లగొండ

వాహనాలు అడ్డగోలుగా నడుపుతున్నారు



విస్తరణ పనులు సాగుతుండటంతో ప్రభుత్వ వాహనాల తో పాటు ప్రైవేట్ వాహనాలు ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారు. బస్టాండ్ నుంచి గొల్లగూడ వరకు రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. బస్టాండ్ నుంచి బయటికి వెళ్తున్న బస్సులు జంక్షన్ చుట్టూ తిరిగి వెళ్లకుండా హైదరాబాద్ రోడ్డు వైపు రాంగ్ రూట్‌లో వెళ్తున్నాయి. దీంతో ఒక్కోసారి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పనులు త్వరితగతన పూర్తిచేసి సమస్యను పరిష్కరించాలి.

● ఎం.మధు, నల్లగొండ

'రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలి'

కేతేపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా రైతులు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా ఎకరానికి రూ.15వేల ఇవ్వాలని, వరి ధాన్యం క్వింటాల్‌కు రూ. 5 వందల బోనస్ చెల్లించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్ డిమాండ్ చేశారు. గురువారం గురువారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.సాయన్న, అయితగోని అనిత, కె.వెంకటేశ్వర్లు, టి.నర్సింహాచారి, ఇరుగదిండ్ల పద్మ, ఎస్.మల్లికార్జున్, ఎం.శంకర్, బి.సుధాకర్, సౌదయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

'అక్రమాలపై విచారణ చేపట్టాలి'

నార్కట్‌పల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): చెర్వుగట్టు దేవస్థానంలో జరుగుతున్న అక్రమాలపై నిగ్గు తేల్చాలని కోరుతూ బీసీ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు కనకాల శ్యాం కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఫిర్యాదు చేశారు. గతంలో దేవస్థానంలోని వివిధ విభాగాల్లో జరిగిన అక్రమాలపై తాను ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన ఎండోమెంట్ అధికారులు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. లడ్డూ నాణ్యత, తూకంలో తేడాలున్నాయని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల అనంతరం ఫిర్యాదులపై విచారించి చర్యలకు సిఫారసు చేస్తామని వారు హామీ ఇచ్చారు.



హాకీ క్రీడాకారులను అభినందిస్తున్న జనమైత్రి సభ్యులు

క్రీడాకారులను ప్రోత్సహించాలి

నల్లగొండటౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించాలని మాజీ కౌన్సిలర్ ఎండి సలీం అన్నారు. అండర్ 19 హాకీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి సాధించిన నలగొండ జట్టులోని క్రీడాకారులను గురువారం పట్టణంలోని పెద్దబండ సెంటర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన అండర్ 19 హాకీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో రాష్ట్రవ్యాప్తంగా 10 టీంలు పాల్గొనగా నల్లగొండ జట్టు ప్రథమ బహుమతి సాధించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. పెద్దబండ ప్రాంతంలో హాకీ క్రీడాకారులు పోటీల్లో రాణిస్తున్నారని అన్నారు. జార్ఖండ్‌లో జరిగే జాతీయ పోటీలకు ఐదుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని, వారు ఆ పోటీల్లోనూ రాణించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనమైత్రి ఫౌండేషన్ సభ్యులు గాదే నరసింహ, కోట సైదులు, నోముల యాదయ్య, పాక లింగయ్య, ఆమంచి శ్రీనివాస్, తెలకలపల్లి శ్రీను, రత్నం యాదయ్య, రావుల మురళి, యాదగిరి రెడ్డి, క్రీడాకారులు సింగం మధు, విగ్నేష్, గణేష్, రాకేష్, అఖిల్, జస్వంత్, యాదాద్రి కార్తీక్, అజయ్, వాసు, వినయ్, ఎండి మాద్, ఫైదాన్, మధు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

శాలిగౌరారం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్, క్యారం పోటీలు గురువారం సాయంత్రం ముగిశాయి. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వాలీబాల్‌లో ప్రథమ బహుమతి చిత్తలూరు, ద్వితీయ చిట్యాల, తృతీయ అడ్లూర్, నాలుగో బహుమతి శాలిగౌరారం జట్లు కైవసం చేసుకున్నాయి. క్యారం పోటీల్లో అడ్లూర్ ప్రథమ బహుమతి, శాలిగౌరారం ద్వితీయ బహుమతి గెలుచుకున్నాయి. విజేత జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కల్లూరి నాగరాజు, కల్లూరి మణికంఠ, జమ్ము రమేష్, వడ్లకొండ పరమేష్ గౌడ్, కల్లూరి లింగయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డెంకల సత్యనారాయణ, సుంచు ముత్యాలు, నేతాజీ యూత్ క్లబ్ ప్రతినిధులు బండారు మహేష్, నిమ్మల శంకర్, రవి, శంకర్, ధనుంజయ్య, సాయి భార్గవ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

చిట్యాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. చిట్యాలలో గురువారం నిర్వహించిన బీఎల్‌ఎఫ్ కార్యనిర్వాహక వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పదవిని రెండు ఏళ్ల బీసీలకు కేటాయించి తెలంగాణ రాష్ట్రం కొత్త ఒరవడిని సృష్టించాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే బిల్లులు చెల్లించాలని, ఈ నెలాఖరు వరకు సీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలన్నారు. మార్చి 15వ తేదీన హైదరాబాద్‌లో లక్షమందితో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగిళ్ల యాదయ్య, బైరై సంజీవ, మోటే కృష్ణయ్య, దొండ నర్సింహ, పెరిక లింగస్వామి, బొంధు కృష్ణయ్య, దొండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

శివలీలకు అనంత వైద్య సేవారత్న అవార్డు

కనగల్, జనవరి 16: (ఆంధ్రజ్యోతి): కనగల్ గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త, శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఆర్ఎంపీ వైద్యురాలు కంబాల శివలీలారెడ్డికి ఆర్యాణి సకల కళావేదిక కరీంనగర్ అనంతవైద్య సేవారత్న జాతీయ పురస్కారాన్ని ప్రకటించారు. కరీంనగర్‌లో ఈ నెల 19వ తేదీన జరిగే ప్రత్యేక కార్యక్రమంలో శివలీలకు అవార్డుతో పాటు స్వర్ణ కంకణం బహూకరించారు. అదేవిదంగా శివలీలకు జాతీయ స్థాయి సంక్రాంతి పురస్కారం అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శివలీల మాట్లాడుతూ తనకు అవార్డు దక్కడం ఆనందంగా ఉందని తెలిపారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

త్రిపురారం జనవరి 16 (ఆంధజ్యోతి): సీపీఎం రాష్ట్ర 4వ మహా సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం మండల నాయకులతో కలిసి రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ కరపత్రం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహా సభలు ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభల్లో ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ ప్రజా సంపదను కొద్దిమంది స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను, బెక్కం ఈదయ్య, జానకమ్మ, వల్లపు సోమయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

'రైతు భరోసా' సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

కేతేపల్లి, నాంపల్లి, కట్టంగూరు, నార్కట్‌పల్లి, మర్రిగూడ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసాకు సంబంధించిన వ్యవసాయం, వ్యవసాయేతర భూమి సాగుకు యోగ్యం కాని భూములను అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించాలని అధికారులు అన్నారు. జిల్లాలో గురువారం వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది వ్యవసాయ యోగ్యంకాని భూముల గుర్తింపు సర్వేను ఉన్నతాధికారులు ప్రారంభించారు. సర్వేలో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు సవిరంగా ఉండాలని సూచించారు. ఎక్కడా తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన రైతులకు సర్వే వల్ల అన్యాయం జరగకుండా ఉండాలన్నారు. వ్యవసాయానికి సాగు చేస్తున్న భూమిని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సర్వే నిర్వహించాలని సూచించారు.

● భూముల సర్వేలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలని కేతేపల్లి తహసీల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి సూచించారు. మండలంలోని మూడు క్లస్టర్ల పరిధిలోని భీమారం, బండపాలెం, కేతేపల్లి గ్రామాల్లో వ్యవసాయ యోగ్యంకాని భూముల గుర్తింపు సర్వేను ఆయన ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో సర్వేను తహసీల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఏవో బి.పురుషోత్తం పర్యవేక్షించారు. అర్హులైన రైతులకు సర్వే వల్ల అన్యాయం జరగకుండా ఉండాలన్నారు. సర్వేలో ఆర్ఐ చాంద్‌పాషా, ఏఈవోలు వీరేష్, నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


కనగల్‌లో వ్యవసాయేతర భూములను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్


కేతేపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి

● నాంపల్లి మండల కేంద్రంలో సర్వే ప్రక్రియను చండూరు ఆర్డీవో శ్రీదేవి పరిశీలించారు. ప్రభుత్వం రైతులకు అందించనున్న రైతుభరోసా కోసం అధికారులు పకడ్బందీగా సర్వేను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేవసింగ్, ఆర్ఐ దయాకర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శివ, ఏఈవో అనూష, పంచాయతీ కార్యదర్శి గంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

● కట్టంగూరు మండలంలోని ఈదులూరు, పిట్టంపల్లి, అయిటిపాముల, ఇస్మాయిల్‌పల్లి గ్రామాల్లో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు రైతుభరోసాలో భాగంగా సాగుచేయని భూములకు సర్వే చేశా రు. ఇస్మాయిల్ పల్లి గ్రామంలో 5 ఎకరాలు, పిట్టంపల్లిలో 27 ఎకరాలు, ఈదులూరులో 50ఎకరాలు, అయిటిపాములలో 3 ఎకరాలు క్షేత్రస్థాయిలో సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, ఏఈవో పరశురాములు, జూనియర్ అసిస్టెంట్లు ఉర్మిళ, భాగ్య, అంతయ్య తదితరులు ఉన్నారు.

● నార్కట్‌పల్లి మండలంలోని ఆరు గ్రామాల్లో సర్వే ప్రారంభమైంది. మాండ్ర, అక్కెనపల్లి, షాపల్లి, అమ్మనబోలు, బీ.వెల్లెంల, ఎల్లారెడ్డిగూడెం రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించారు. భూ భారతిలోని పహణీ జాబితా ఆ ధారంగా గ్రామాల్లో పర్యటించి సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించారు.

● మర్రిగూడ మండలంలోని ఎరుగండ్లపల్లి, శివన్నగూడ, మర్రిగూడ, సరంపేట గ్రామాల్లో రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించాలని సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సువర్ణ, ఆర్ఐ రవినాయక్, హేమలత, సురేష్ తదితరులు ఉన్నారు. ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో భాగంగా ముగింపు సందర్భంగా ఎంపీడీవో మున్నయ్య సూపర్ చెక్ నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 20 గ్రామపంచాయతీలకు 413 గృహాలకు సూపర్ చెక్ నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎం పీడీవో, గ్రామ కార్యదర్శులు కలిసి సర్వే నిర్వహించగా 392 గృహాల్లో సూపర్ చెక్‌ను నిర్వహించినట్లు తెలిపారు. మిగతా ఇళ్లను కూడా చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.


మర్రిగూడలో రైతు భరోసా సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీదేవి, అధికారులు

కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు

● కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): యువజన కాంగ్రెస్‌లో కష్టపడి ప నిచేసే వారికి మంచి గుర్తింపు భవిష్యత్తు ఉంటుందని, యువజన కాంగ్రెస్‌లో మంచి వక్త అయితే కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. అఖిల భారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం సీజన్-5 కి సంబంధించిన పోస్టర్లను గురువారం ఆ యన మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని పేర్కొన్నారు. ఇప్పుడున్న మంత్రులు, ఎంపీలు, రాష్ట్ర, జాతీయ కాంగ్రెస్ నాయకులు చాలామంది మొదట యువజన కాంగ్రెస్‌లో పనిచేసిన వారేనని ఆయన తెలిపారు. పార్టీ ఏ కార్యక్రమాలు చేపట్టినా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నిర్వహిస్తున్న యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం యు వతకు రాజకీయం, సామాజిక సమస్యలు, దేశ అభివృద్ధిపై చర్చించే ప్రత్యేక వేదికగా రూపొందించబడిందని తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తిరుగుడు రవియాదవ్, షేక్ జహంగీర్ బాబా, జాల మణికంఠస్వామి, వల్కి దిలీప్, అబ్బనబోయిన రాముయాదవ్, రఘుమారెడ్డి, కిన్నెర హరికృష్ణ, మల్‌రెడ్డి భానుచందర్‌రెడ్డి, నాగరాజు, అజారుద్దీన్, మంచికంటి సిద్ధార్థ, ఆనంద్, దాసరి విజయ్, నందిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి

గ్రామీణ క్రీడాకారులకు అండగా ఉంటాం

నల్లగొండరూరల్: గ్రామీణ క్రీడాకారులకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నసూరారం గ్రామంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ముగింపు సమావేశానికి ఆయన హాజరయ్యారు. మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయతో కలిసి విజేతలకు బ హుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలు, క్రీడాకారులకు అండగా ఉం డి వారిని ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంకు ధనలక్ష్మి, నాగరాజు, సతీష్, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న మోహన్‌రెడ్డి, లక్ష్మయ్య

యూత్ డిక్లరేషన్‌ను అమలుచేయాలి : డీవైఎఫ్ఐ

మునుగోడురూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాంగా యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అయితగోని విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు వారు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు కట్ట వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, నాయకులు పగిళ్ల మధు, కట్ట ఆంజనేయులు, వనం సంపత్, కుక్కల బాలస్వామి, బొందు అనిల్, ఎనుగుల మచ్చేందర్, బొందు ముత్యాలు, చేకూరి ప్రేమ్ సాగర్, బొందు శివ, జిల్లపల్లి శివ, శ్రీకాంత్, బొందు శ్రీను, చేకూరి అరుణ్, సాగర్, కుక్కల కార్తీక్, కుక్కల మహేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు మహేష్, విజయ్‌కుమార్

విషకీటకం కాటుతో విద్యార్థిని మృతి

● నివాళులర్పించిన ఉపాధ్యాయులు


శ్రీజ (ఫైల్ ఫొటో)

నాంపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నాంపల్లి మండలంలోని మేళ్లవాయి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శ్రీజ (13) ఈ నెల 15వ తేదీన ఇంట్లో విష పూరితమైన పురుగు కాటు వేసింది. దీంతో శ్రీజ వాంతులు చేసుకొని నోటి నుంచి నురగ రావడంతో గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే శ్రీజ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శ్రీజ పసునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. విషయం తెలుసుకున్న ఇన్‌చార్జి విద్యాధికారి మల్లిఖార్జున్‌రావు, ఉపాధ్యాయులు నక్క యుగేందర్, జింకల సత్యనారాయణ, కర్నాటి అరుణకుమార్, నల్లపు యాదగిరి, దామెర రమేష్‌లు గురువారం విద్యార్థిని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ధ్వంసమైన డ్రైనేజీ పైప్‌లైన్

● చెర్వుగట్టు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద డ్రైనేజీ



చెర్వుగట్టులో లక్ష్మీనరసింహస్వామి ఆలయం మలుపు వద్ద ధ్వంసమైన డ్రైనేజీ పైప్‌లైన్

నార్కట్ పల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెల మొదటి వారంలో చెర్వుగట్టులో బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. వేల సంఖ్యలో వాహనాలు.. లక్షల సంఖ్యలో భక్తులు క్షేత్రానికి తరలిరానున్నారు. ఇందుకోసం చేయాల్సిన ఏర్పాట్ల నిమిత్తం 15 రోజుల ముందు నుంచే అధికార గణం సిద్ధమవుతోంది. ప్రధానంగా పారిశుధ్యం కోసం ఏం చేయాలో... ఎలా చేయాలో ఓ ప్ర ణాళిక రూపొందించుకుంటున్నారు. కానీ చెర్వుగట్టు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన మూలమలుపు వద్ద డ్రైనేజీ పైప్‌లైన్ పగిలి ఏర్పడిన రంధ్రం మాత్రం అధికారులకు కనపడటం లేదు. అది ప్రమాదకరంగా మారిందని చెప్పినా పట్టించుకోవటం లేదన్న విమర్శలు ఉన్నాయి. నల్లగొండకు రోడ్డు నుంచి నల్లచెర్వు కట్ట మీదుగా చెర్వుగట్టుకు వచ్చే దారిలో పార్వతీ అమ్మవారి ఆలయ సమీపాన లక్ష్మీనరసింహస్వామి ఆలయం మూలమలుపు వద్ద ఉన్న డ్రైనేజీ పైప్ పగిలి పెద్ద రంధ్రం ఏర్పడింది. ఈ రంధ్రంపై ద్విచక్ర వాహనాలు పయనిస్తూ కిందపడి గాయపడుతున్నారు. వాహనాలు ఈ మూలమలుపు వద్ద మళ్లేందుకు రంధ్రం కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. రెండు వారాల్లో జాతర ఉన్న దృష్ట్యా ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీ పైప్‌కు ఏర్పడిన రంధ్రాన్ని మూసివేయించి ప్రమాదాలను నివారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అమ్మవారి కల్యాణానికి దీక్షా స్వాముల ఆహ్వానం

కేతేపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొప్పోలు గ్రామానికి చెం దిన తిరుపతమ్మ తల్లి దీక్షా స్వాములు గురువారం టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్‌ను నకిరేకల్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. గ్రామంలో నిర్మించిన తిరుపతమ్మ సమేత గోవిందస్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం తిరుపతమ్మ కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. గురువారం రవీందర్‌ను కలిసిన తిరుపతమ్మతల్లి దీక్ష స్వాములు ఈ ఏడాది నిర్వహించే కల్యాణోత్సవానికి రావాలని ఆహ్వానించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శుక్రవారం 17 జనవరి 2025



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ :18004251442

యాదాద్రి :1800 425 7106

సూర్యాపేట :1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.139	220	250
సూర్యాపేట	రూ.135	200	230
నల్లగొండ	రూ.130	200	220

ఉష్ణోగ్రత గరిష్ఠం 28.5 । కనిష్ఠం 18.0



చిట్యాల మండలం వెలిమినేడులో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

సర్వేల సందడి

- క్షేత్రస్థాయి పరిశీలనకు కదిలిన యంత్రాంగం
- ఈ నెల 20లోగా నాలుగు పథకాలపై సర్వే పూర్తి
- 21 నుంచి 24 వరకు గ్రామసభలు
- 25న ఆన్‌లైన్‌లో లబ్ధిదారుల నమోదు ప్రక్రియ
- లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా అధికారుల కసరత్తు

నల్లగొండ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలోని పల్లెలు, పట్టణాల్లో సర్వేల సందడి మొదలైంది. గురువారం ప్రారంభమైన ఈ సర్వే ప్రక్రియ ఈనెల 20వ తేదీ వరకు కొనసాగనుంది. తదుపరి 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల జాబితాలను చదివి ఆమోదం తీసుకుంటారు. 25న ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ చేపట్టి 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను అమలు చేస్తారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందుకు అధికారులు ఉమ్మడి జిల్లాలో సర్వే ప్రక్రియను ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలో 1168 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మొత్తం 394 బృందాలు రైతు భరోసాకు సంబంధించి సర్వే నిర్వహిస్తున్నాయి. ప్రతీ బృందంలో వ్యవసాయ అధికారితో పాటు ఓ మిగతా 7వ పేజీలో...

బత్తాయి రైతుకు
సాగు కష్టాలు

బత్తాయి సాగు చేస్తున్న రైతులకు కష్టాలు వీడటం లేదు. వాతావరణ మార్పులు, వరుస తెగుళ్ల వ్యాప్తి, బత్తాయి ధరలు భారీగా పడిపోవడం, పెట్టుబడులు పెరగడంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం కరువై రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బత్తాయి సాగు ఏటా తగ్గుతూ వస్తోంది.

● ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ వ్యవసాయం

- వాతావరణ మార్పులతో తెగుళ్లు
- భారీగా పెరిగిన పెట్టుబడులు
- తగ్గిన దిగుబడి, ధర
- ప్రభుత్వ ప్రోత్సాహమూ కరువు
- నష్టపోతున్న రైతులు



కాయలే లేని బత్తాయి చెట్టు, మంగుపట్టిన బత్తాయి



త్రిప్స్ వ్యాపించడంతో ముడతలు పడిన ఆకులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు దశాబ్దాల క్రితం 2లక్షల ఎకరాలకు పైబడి బత్తాయి సాగుతో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండేది. అప్పట్లో నీటి వనరులు పరిమితం కావడం, బత్తాయి సాగుకు పెద్దగా నీటి అవసరం లేకపోవడంతో పాటు పంటకు అనుకూలమైన ఎర్రచల్క. నేలలు అధిక విస్తీర్ణంలో ఉండటంతో బత్తాయి అధికంగా సాగైంది. కాలక్రమేణా బత్తాయి సాగులో రైతులకు కష్టాలు మొదలయ్యాయి. పంట గిట్టుబాటు కాకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. దీంతో తోటలను చాలా వరకు తొలగించారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 40వేల ఎకరాల్లో మాత్రమే బత్తాయి సాగవుతోందని అధికారులు చెబుతున్నా, 20వేల ఎకరాలే మిగిలిందని అంచనా.

వెంటాడుతున్న తెగుళ్లు

వాతావరణ మార్పులతో బత్తాయిని తెగుళ్ల వెంటాడుతున్నాయి. గాలిలో తేమ అధికం కావడంతో పాటు అకాల వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలు బత్తాయిని కోలుకోకుండా చేస్తున్నాయి. ప్రధానంగా వేరుకుళ్ల వ్యాప్తితో తోటలు నిలువునా ఎండిపోయాయి. ఎన్ని సస్యరక్షణ చర్యలు చేపట్టినా నియంత్రణలోకి రావడం లేదని రైతులు చెబుతున్నారు. మంగునల్లి వ్యాప్తి అధికమైంది. కాయ గోలి దశ ఉన్నప్పటి నుంచే నల్లి వ్యాపించి కాయపైన ఉన్న తొక్కలోని రసం పీల్చి వేయడంతో నల్లని పెంకుగా మారుతోంది. ఆకులపై మచ్చలు ఏర్పడుతున్నాయి. దీంతో రంగు మారిన కాయను మార్కెట్‌లో వ్యాపారులు కొనుగోలు చేయడంలేదు. సాధారణ మందులకు నల్లి తగ్గడం లేదు. రెండేళ్లుగా ఈ నల్లి వ్యాప్తి అధికమైంది. ప్రతి 15 రోజులకోసారి సుమారు రూ.1,400 నుంచి రూ.2వేల వరకు వ్యయం చేసే మందులు పిచికారీ చేస్తున్నా మంగు నల్లి అదుపులోకి రావడం లేదు. బత్తాయిలో మిగతా 7వ పేజీలో...

● సాగులో సమస్యలు ఎదుర్కొంటున్నాం



తొమ్మిది ఎకరాల్లో బత్తాయి సాగు చేస్తున్నా. ప్రస్తుతం ఆరు సంవత్సరాల వయసు గల చెట్లు ఉన్నాయి. వేరుకుళ్లతో పాటు మంగు నల్లి వ్యాప్తి అధికంగా ఉంది. వాతావరణ మార్పులతో పంట దిగుబడులు సరిగా రావడం లేదు. ఎరువులు, పురుగు మందులు, కూలీల ధరలు రెండింతలయ్యాయి. దీంతో పెట్టుబడులు భారీగా పెరిగాయి. సాగు చాలా కష్టంగా ఉంది. బత్తాయి రైతులకు ప్రోత్సాహకాలు అందించి ప్రభుత్వం ఆదుకోవాలి.

- కుందూరు మురళీధర్‌రెడ్డి, బత్తాయి రైతు, హాలియా



నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన బ్యాలెట్ బాక్సులను భద్రపరుస్తున్న సిబ్బంది

బ్యాలెట్ బాక్సులు
వచ్చేశాయ్

- పంచాయతీ పోరుకు ముందస్తు ఏర్పాట్లు
- గుర్తులు సైతం సిద్ధం చేసిన అధికారులు

నల్లగొండ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. గ్రామీణ ఓటర్లతో పాటు పోలింగ్ కేంద్రాల జాబితాను అధికారులు ఇప్పటికే విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలో పోలింగ్ కేంద్రాలను అధికారులు ఇప్పటికే ప్రకటించారు. నల్లగొండ జిల్లాలో 844 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో అధికారులు ముందస్తు సన్నాహక చర్యలు ప్రారంభించారు.

పంచాయతీ పోరుకు కీలకమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది. సాధారణ ఎన్నికల మాదిరిగా కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ రహితంగా ఉంటాయి. ఒక్కో బ్యాలెట్ పత్రంపై ఎన్నికల సంఘం సూచించిన గుర్తులు, నోటాను ముద్రించాల్సి ఉంటుంది. సర్పంచి అభ్యర్థికి 30, వార్డు మిగతా 6వ పేజీలో...

చెర్వుగట్టు జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

● వచ్చే నెల 2 నుంచి 9వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు ● సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఇలాత్రిపాఠి



చెర్వుగట్టు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్ ఇలాత్రిపాఠి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఫిబ్రవరి 2 నుంచి 9వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గురువారం చెర్వుగట్టుపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆమె మాట్లాడారు. ఆర్డీవో అశోక్‌రెడ్డి సమన్వయకర్తగా ఉత్సవ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పర్యాయం ఉత్సవాలకు సుమారు 3లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. దేవాదాయశాఖతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రధానంగా పారిశుధ్యం, పార్కింగ్, శాంతిభద్రతలు, విద్యుత్, ఆరోగ్య అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జాతర విధులు నిర్వర్తించే అధికారులు వారికి కేటాయించిన పాయింట్లలో కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా అదనపు కలెక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈనెల 27న మరోసారి సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, జాతర నిర్వహణ, అధికారులు తీసుకునే నిర్ణయాల్లో పార్టీ కార్యకర్తల జోక్యం లేకుండా సహకరిస్తానని అన్నారు. కల్యాణం, అగ్నిగుండాలకు భారీ సంఖ్యలో భక్తులు రానున్నందున ఏమాత్రం ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అంతకుముందు ప్రధానాలయం మూల విరాట్టు వద్ద ప్రత్యేక పూజల్లో కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొన్నారు. వారికి దేవస్థాన అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, డీఎస్పీ రమేశ్, ఆలయ ఈవో సిరికొండ నవీన్‌కుమార్, ఏసీ భాస్కర్, ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, మాజీ ప్రజాప్రతినిధులు బత్తుల ఊశయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, రేగట్టె నర్సిరెడ్డి, నేతకాని కృష్ణయ్య, దూదిమెట్ల సత్తయ్య, బండ సాగర్‌రెడ్డి, నల్ల వెంకన్న, సాగర్ల సైదులు, మేకల వెంకన్న, పాశం శ్రీనివాస్‌రెడ్డి, రేగట్టె రాజశేఖర్‌రెడ్డి, వారాల రమేశ్, రేగట్టె నవీన్‌రెడ్డి, గడుసు శశిధర్‌రెడ్డి, మల్గ శంకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

నార్కట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ల్యాబ్, రోగుల పడకలు, అవుట్ పేషెంట్, మందుల పంపిణీ, నిల్వ రికార్డులను పరిశీలించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలుంటాయని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఆశాకార్యకర్తలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణులను చైతన్యపర్చాలని సూచించారు. ఆమె వెంట మెడికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్ ఉన్నారు.

భూముల సర్వే పక్కాగా నిర్వహించాలి

(ఆంధ్రజ్యోతి, చిట్యాలరూరల్, చిట్యాల): రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న 'రైతు భరోసా' పథకానికి సాగులో ఉన్న భూముల గుర్తింపు సర్వేను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం చిట్యాల మండలం వెలిమినేడులో సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న భూముల వివరాల మేరకు సర్వే నిర్వహించాలన్నారు. వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేసే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. అంతకుముందు చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్, తహసీల్దార్ కృష్ణనాయక్, ఎంపీడీవో జయలక్ష్మి, మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు
ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● ఎస్పీ శరత్ చంద్ర పవార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం నల్లగొండ పరిధిలోని చర్లపల్లిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు నూతనంగా మిషన్ ట్రిపుల్ ఆర్ నూతన కార్యక్రమాన్ని చేపట్టామని, ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు సాగనున్నామన్నారు. వాహనాలు నడిపే సమయంలో విధిగా రోడ్డు నియమాలు, నిబంధనలు పాటించాలని, దీంతో రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు. అతివేగంగా వాహనాలు నడపడంతోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాహనాలను నడిపే సమయంలో తమ ప్రాణాలతో పాటు కుటుంబసభ్యులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్స్, నియమ నిబంధనలు పాటించాలన్నారు. గ్రామాల్లో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలను కమిటీ వివరిస్తుందన్నారు. అనంతరం సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. చర్లపల్లిలో ఏడుగురితో రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీలో ఒక రిటైర్డు ఉద్యోగి, ఇద్దరు రాజకీయ నాయకులు, ఇద్దరు మహిళలు, ఇద్దరు గ్రామ పెద్దలు ఉన్నారు. కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, టూటౌన్ సీఐ రాఘవరావు, రూరల్ ఎస్ఐ సైదాబాబు, డీటీఆర్టీ ఇన్‌చార్జి, రిటైర్డు సీఐ అంజయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మురిపెం తీరకుండానే
మృత్యుఒడికి

● దైవదర్శనానికి వెళుతూ అనంత లోకాలకు..
● మహారాష్ట్రలో జరిగిన ప్రమాదంలో నలుగురు జిల్లావాసుల దుర్మరణం



కుమారుడికి పెళ్లయి ఎనిమిదేళ్లయింది. పిల్లలు కావడం లేదు. తిరగని ఆస్పత్రి లేదు. మొక్కని దేవుడు లేడు. వీరి యాతన చూసిన ఆ భగవంతుడు కరుణించి ఓ చిన్నారిని ప్రసాదించాడు. దీంతో ఆ ఇంట ఆనందాల పంట పండింది. లేకలేక కలిగిన ఆ చిన్నారిని అల్లారు ముద్దుగా పెంచుకుంటూ సాగిపోతున్న ఆ కుటుంబం గతంలో ఓ సారి మొక్కిన మొక్కు తీర్చుకోవాలని సంకల్పించింది. సంక్రాంతి పండుగ అందరం ఒక చోట కలిసి చేసుకొని, అనంతరం మొక్కు తీర్చుకునేందుకు వెళ్దామని నిర్ణయించుకున్నారు. అనుకున్నట్లుగానే కుటుంబ సభ్యులంతా కలిసి మొత్తం 14 మంది ఒక దగ్గరికి చేరుకొని షిర్డీ సాయినాథుడి దర్శనంకోసం బయలుదేరారు. ఆ సాయినాథుడి దర్శనం పూర్తయ్యాక చుట్టుపక్కల ఆలయాల దర్శనం కోసం వెళ్తుండగా, అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ముందుగా వెళుతున్న ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేస్తూ వీరి వాహనం ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ముక్కుపచ్చలారని ఆ చిన్నారి(6నెలలు) మృత్యువాత పడ్డాడు. అదే విధంగా మరో ముగ్గురు మహిళలు కూడా దుర్మరణం చెందడంతో ఆ కుటుంబం రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. (ఆంధ్రజ్యోతి, మోత్కూరు) ● వివరాలు ప్రధాన సంచికలో..

వైద్యులు సమయపాలన పాటించాలి

● జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్

కొండమల్లేపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వైద్యులు సమయపాలన పాటిస్తూ ఆస్పత్రికి వచ్చే వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. దేవరకొండ డివిజన్‌లోని 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి కొండమల్లేపల్లి పీహెచ్‌సీలో నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యాధికారులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. రోగులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి, ప్రజల్లో గౌరవం పెంచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇండికేటర్, ఎంసీహెచ్, ఆర్ఐ, ఎన్‌సీడీ, సీడీఆర్‌లపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో దేవరకొండ ఉప వైద్యాధికారి కేశ రవి, కృష్ణకుమారి, అరుంధతి, పద్మజ, మెడికల్ ఆఫీసర్ ఉషారాణి తదితరులున్నారు.

నిలిచిన మూసీ నీటి విడుదల

కేతేపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మూసీ ఆయకట్టుకు తొలి విడత సాగునీటి విడుదలను అధికారులు గురువారం నిలిపివేశారు. మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టులో యాసంగి పంట సాగుకు వంద రోజులపాటు సాగు నీటిని విడుదల చేయాలని నిర్ణయించిన అధికారులు గత డిసెంబరు 21నుంచి మొదటి తడి నీటిని విడుదల చేస్తున్నారు. మొదటి విడత నీటి విడుదలకు నిర్ణయించిన 25రోజుల గడువు ముగియడంతో ఆయకట్టుకు సాగునీటి విడుదలను అధికారులు గురువారం నిలిపివేశారు. మొదటి విడత నీటి విడుదల నాడు ప్రాజెక్టు నీటిమట్టం 644.10 అడుగులుగా ఉండగా, మొదటి తడి నీటి విడుదల నిలిపివేసే నాటికి ప్రాజెక్టు నీటిమట్టం దాదాపు నాలుగు అడుగుల మేర తగ్గి 640.45అడుగులుగా ఉంది. 10రోజుల విరామం తర్వాత రెండో విడత సాగు నీటిని ఈ నెల 26నుంచి విడుదల చేయనున్నారు.



మూసీ కుడి ప్రధాన కాల్వలో నిలిచిపోయిన నీటి విడుదల

సీఎంఆర్
అప్పగించని మిల్లర్లపై చర్యలు

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను సకాలంలో చెల్లించని మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని, సదరు మిల్లులను బ్లాక్ లిస్టులో ఉంచుతామని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం ఆయన ఛాంబర్‌లో రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గత యాసంగి సీఎంఆర్‌ను ఈనెల 25లోగా వందశాతం చెల్లించాలన్నారు. యాసంగిలో 3,26,099 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లు అప్పగించామని, అందుకు 2,21,747 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ చెల్లించాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 2,18,092 మెట్రిక్ టన్నులు మాత్రమే చెల్లించారన్నారు. మిగిలిన 19,856 మెట్రిక్ టన్నులు ఈనెల 25 లోగా అప్పగించాలని ఆదేశించారు. ఈ ఏడాది వానాకాలం సీఎంఆర్‌ను నిర్దేశించిన సమయంలోగా మిల్లర్లు చెల్లించాలని ఆదేశించారు. లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడిపితే చర్యలు : సీఐ

దేవరకొండ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని దేవరకొండ సీఐ నర్సింహులు హెచ్చరించారు. దేవరకొండలో డిండి రోడ్డు, మీనాక్షి సెంటర్, కల్వకుర్తి రోడ్డులో గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. వాహనదారులు నిబంధనలు పాటించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని కోరారు. డ్రంకన్‌డ్రైవ్ నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడిపినవారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

ఎమ్మార్పీఎస్ దేవరకొండ అధ్యక్షుడిగా ప్రభు



పొట్ట ప్రభుకు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దేవరకొండ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ దేవరకొండ పట్టణ అధ్యక్షుడిగా పొట్ట ప్రభును నియమిస్తున్నట్లు ఆ సంఘం జాతీయ నాయకుడు కంబాలపల్లి వెంకటయ్య ప్రకటించారు. ఈ మేరకు గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన సంఘం జాతీయ, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి



కొండమల్లేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొండమల్లేపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుపాక గోపాల్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకూరి నాగరాజు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పు వేల గొంతులు దండోరా సాంస్కృతిక మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఈదుల ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్ల శ్రీకాంత్ జాంబవ్, జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్, నాగరాజు, పేర్వావల వెంకటయ్య, సైదులు, పంది శ్రీను, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త పంచాయతీలకు సన్నాహాలు

● నిడమనూరు మండలంలో ఆరు పంచాయతీలకు ప్రతిపాదనలు ● 35కు చేరనున్న గ్రామ పంచాయతీలు

పరిపాలనా ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా నూతన పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించింది. దీంతో నిడమనూరు మండలంలో కొత్తగా ఆరు పంచాయతీలు ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు.

-నిడమనూరు, (ఆంధ్రజ్యోతి)



నిడమనూరు మండలం గోవిందన్నగూడెం గ్రామ వ్యూ

మండలంలో ఇండ్లకోటయ్యగూడెం శివారుగా ఉన్న మార్తివారిగూడెం. మారుపాక పరిధిలోని గోవిందన్నగూడెం, రేగులగడ్డ పరిధిలోని రాంనగర్‌తండా, గుంటిపల్లి పరిధిలోని జంగాలవారిగూడెం, వల్లభాపురం పరిధిలోని కక్కయ్యగూడెం, వేంపాడ్ పరిధిలోని గగన్‌పల్లివారిగూడెం గ్రామాలను కొత్త పంచాయతీలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపించారు. అధికారుల ప్రతిపాదనలతో కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆశతో ఉన్నారు. ప్రత్యేక పంచాయతీల ఏర్పాటుతో అదనంగా నిధులు మంజూరై, తమ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆశిస్తున్నారు. గతంలో మండలంలో 24 పంచాయతీలు ఉండేవి. గత ప్రభుత్వం 500 జనాభా ఉన్న ప్రతి పల్లెను పంచాయతీగా ఏర్పాటు చేయడంతో పాటు నూతన మండలాలు కూడా ఏర్పాటు చేసింది. దీంతో కన్నెకల్, ధర్మాపురం పంచాయతీలు మాడ్గులపల్లి మండలంలో, నేతాపురం, మేగ్యాతండా పంచాయతీలు తిరుమలగిరి(సాగర్) మండలంలో కలిపారు. అలాగే కొత్తగా గుంటుకగూడెం, సోమారిగూడెం, వెంకటాపురం, ఎర్రగూడెం, పార్వతీపురం, వడ్డెరగూడెం, ఇండ్లకోటయ్యగూడెం, మార్లగడ్డ, బంటువారిగూడెం గ్రామాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటికితోడు అదనంగా కొత్తగా మరో ఆరు పంచాయతీలు ఏర్పాటైతే మండలంలో పంచాయతీల సంఖ్య 35కు పెరిగే అవకాశం ఉంది.

ఆయా గ్రామాల ప్రజలు తమ గ్రామాలు కొత్త పంచాయతీలుగా ఏర్పాటు కావాలని ఆశిస్తున్నారు. గ్రామాలు పంచాయతీలుగా ఏర్పాటైతే సర్పంచ్ పదవులతో పాటు వార్డు సభ్యుల పదవులు కూడా ఉంటాయి. దీంతో గ్రామాల్లో పదవులు పొంది పెత్తనం చేయాలనుకునేవారు రోజురోజుకు పెరుగుతున్నారు. వివిధ పదవుల కోసం పోటీపడే ఆశావహులు నూతన పంచాయతీల కోసం ఎదురుచూస్తున్నారు. వచ్చే నెలలో గ్రామ పంచాయతీల ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికలకు ముందే తమ గ్రామాలు ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు కావాలని ఆయా గ్రామాల ప్రజలు ఆశిస్తున్నారు.

ఆరు పంచాయతీలకు ప్రతిపాదనలు పంపాం



మండలంలో మార్తివారిగూడెం, గోవిందన్నగూడెం, కక్కయ్యగూడెం, రాంనగర్‌తండా, జంగాలవారిగూడెం, గగనపల్లి వారిగూడెం ఆరు గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. ఆయా గ్రామాల్లో జనాభా, ఓటర్లు, పాత పంచాయతీలకు ఉన్న దూరం తదితర అంశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుంది. కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

-గుర్రం వెంకటేశం, ఎంపీడీవో, నిడమనూరు

ప్రత్యేక పంచాయతీతో గ్రామ అభివృద్ధి



చిన్న గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. గ్రామంలో పథకాల అమలుకు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేస్తుంది. కొత్త గ్రామ పంచాయతీలతో పరిపాలనా సౌలభ్యం ప్రజలకు మరింత దగ్గరవుతుంది. అభివృద్ధి, గ్రామీణ ప్రజలకు పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

- సిరిశాల మల్లేష్, మాజీ సర్పంచ్, జంగాలవారిగూడెం

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

త్రిపురారం జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురు వారం మండల నాయకులతో కలిసి రాష్ట్ర మహసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ కరపత్రం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహా సభలు ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభల్లో ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ ప్రజా సంపదను కొద్దిమంది స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను, బెక్కం ఈదయ్య, జానకమ్మ, వల్లపు సోమయ్య, జానీ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న 5 సెల్‌ఫోన్లు అందజేత



సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఎస్ఐ రాంమూర్తి

కొండమల్లేపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పోగొట్టుకున్న ఐదు సెల్‌ఫోన్లు బాధితులకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామ్మూర్తి గురువారం అందజేశారు. గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన ఆదిరాల ఈదయ్య, కొండమల్లేపల్లికి చెందిన మారేపల్లి యాదయ్య, పాక రామకృష్ణ, చెన్నారం గ్రామానికి చెందిన రమావత్ అంజయ్య, చింతపల్లికి చెందిన భీమనోని ఈదయ్యకు చెందిన సెల్‌ఫోన్లు వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకొని తిరిగి అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక సాయం

తిరుమలగిరి(సాగర్), జనవరి 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రామలింగంగౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి జారిపడి గాయపడ్డాడు. కాంగ్రెస్ నాయకుడు గడ్డం సాగర్‌రెడ్డి గురువారం రామలింగంగౌడ్‌ను పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

● యాదయ్య, ఎస్ఐ, చింతపల్లి



చిన్నప్పటి నుంచే ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తే 70 శాతంపైగా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని చింతపల్లి ఎస్ఐ యాదయ్య అన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

-చింతపల్లి,(ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి: రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు ఏమిటీ ?

ఎస్ఐ : హైవేపై వెళ్తున్న వాహనదారులు అతివేగంతో పాటు వ్యతిరేక దిశలో వాహనాలు నడపడం, రాత్రి వేళ్లలో రోడ్లపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నిలపడం, వాహనాలకు లైట్లు, బ్రేకులు, టైర్లు సక్రమంగా లేకపోవడం

ఆంధ్రజ్యోతి: మాసోత్సవాల్లో భాగంగా ఏం కార్యక్రమాలు చేపట్టారు.

ఎస్ఐ: విద్యా సంస్థలతో పాటు చిన్నారులు, యువత, ఆటోలు వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రజల్లో చైతన్యం కలిగించేలా సదస్సులు, బ్యానర్లు పోస్టర్లు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రాత్రి వేళ్లలోనే ఎక్కువగా హైవేపై ప్రమాదాలు జరుగుతుంటాయి ? నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్ఐ : రాత్రి వేళలో ప్రమాదాల నివారణకు వాహనాల ముందు, వెనుక ఇరు వైపులా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేస్తున్నాం. సామర్థ్య పరీక్షలకు వచ్చే ప్రతి వాహనానికిఈ స్టిక్కర్లు వేయిస్తున్నాం. అలాగే రాత్రి వేళలో రోడ్డు దాటే గేదెలు, పశువుల వల్ల ప్రమాదాల నివారణకు పశువుల కొమ్ములకు సైతం స్టిక్కర్లు అంటించడంతో పాటు రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మాసోత్సవాలలో ఇప్పటి వరకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించారు ?

ఎస్ఐ : రహదారి భద్రతకు ప్రధాన రహదారులు, చెక్ పోస్టులు, విద్యా సంస్థల్లో వాహనదారులకు గులాబీ పువ్వు అందించి అవగాహన కల్పించాం. పోలీస్‌శాఖ, విద్యార్థులతో పాటు యువతను, ప్రజాప్రతినిధులు, ఆటో, ట్యాక్సీ తదితర సంఘాలను భాగస్వాములను చేశాం

వ్యవసాయేతర భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

● మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్ ● గ్రామాల్లో ప్రారంభమైన సర్వే ● పర్యవేక్షించిన రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు

మిర్యాలగూడ అర్బన్, మిర్యాలగూడరూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా పథకం అమలు కోసం అధికారులు చేపట్టిన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్ సూచించారు. మండలంలోని ఆలగడప, అన్నారం గ్రామాల్లో సిబ్బందిని నిర్వ హిస్తున్న సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలగడప పంచాయతీ పరిధిలోని వ్యవసాయేతర భూములను గుర్తించగా వాటికి లబ్ధి కలుగకుండా తొలగించాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు ఉన్నారు.



ఆలగడపలో రైతుల భూములను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్



దేవరకొండ డివిజన్ పరిధిలోని దోన్యాలలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రమణారెడ్డి

మిర్యాలగూడలో 17 బృందాలు

మిర్యాలగూడ యోజకవర్గపరిధిలో వ్యవసాయేతర భూముల గుర్తింపునకు రెవెన్యూ, వ్యవసాయాధికారులు 17 బృందాలు ఏర్పడి భూ సర్వే నిర్వహిస్తున్నారు. భూ భారతి పోర్టల్ హార్ కాపీలోని పట్టాదార్ పాస్‌పుస్తకలోని సర్వేనంబర్ల ఆధారంగా సాగు భూముల ప్రస్తుత పరిస్థితిని గుర్తించి వివరాలను పొందుపరుస్తున్నారు. దామరచర్లలో-4 బృందాలు, మిర్యాల గూడలో-5, అడవిదేవులపల్లిలో -2, వేములపల్లిలో -3, మాడ్గుల పల్లిలో-3 బృందాలు సర్వేలో పాల్గొంటున్నాయి. మిర్యాల గూడలో తొలిరోజు హైదలాపురం, అన్నారం, ఆలగడప, తడకమళ్ల, తక్కెళ్లపాడు, గూడూరు, కిష్టాపురం, నందిపాడు, గ్రామాల్లో సర్వేను అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో సైదానాయక్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, మృదుల, ఏఈవోలు షఫీ, రమ్య, అఫ్రీన్, గోపి, రమేష్ పాల్గొన్నారు.

● వేములపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం, మొల్కపట్నం గ్రామాల్లో రెవెన్యూ, వ్యవసాయాధికారులు నిర్వహిస్తున్న సర్వేను తహసీల్దార్ పుష్పలత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగు చేసే ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇచ్చేందుకే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తుందన్నారు. అనంతరం గ్రామాల్లో ప్రత్యేక సభలను ఏర్పాటు చేసి సాగుకు యోగ్యంగా లేని, భూముల వివరాలను వెల్లడించి అర్హులను గుర్తిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏవో కిశోర్‌నాయక్, ఆర్ఐ స్పందన, ఏఈవోలు ఉన్నారు.

● మాడ్గులపల్లి,(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాములపాడు, బీమనపల్లి, గండ్రవానిగూడెం, అభంగాపురం, పూసలపాడు, గజలాపురం, నర్సింగులగూడెం గ్రామాల్లో సర్వేను తహసీల్దార్ సురేష్‌కుమార్ పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మించి 15.16ఎకరాల భూమిని గుర్తించామని, ఇండస్ట్రీస్, మైనింగ్, ఇటుకబట్టీలుగా మారిన 18 మంది రైతుల 26 ఎకరాలు, భూసేకరణలో గుర్తించిన ఇద్దరు రైతుల 2.2 ఎకరాలు గుర్తించామని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రేణుక, ఏవో శివకుమార్, నాగయ్య పాల్గొన్నారు.

● అడవిదేవులపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉల్సాయిపాలెం, బాలెంపల్లి, అడవిదేవులపల్లి గ్రామాల్లో తహసీల్దార్ కె.శ్రీనివాస్, ఎంపీడీవో మోసిన్‌బిన్ అహ్మద్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్యామ్‌సుందర్, ఏఈవో నరేష్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

దేవరకొండలో డివిజన్ 146 బృందాలు

దేవరకొండ,కొండమల్లేపల్లి, (ఆంధ్రజ్యోతి): దేవరకొండ డివిజన్ పరిధిలోని నేరేడుగొమ్ము, దోన్యాల, చెన్నారం గ్రా మా ల్లో కొండమల్లేపల్లిమండలం దోనియాల, చెన్నంనేనిపల్లి, చెన్నారం పంచాయతీల్లో సర్వేను దేవరకొండ ఆర్డీవో రమణా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో 146 టీమ్‌లు 151 రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 20 వరకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క బృందంలో మండల వ్యవసాయశాఖ అధికారి, ఆర్ఐ లేదా డిప్యూటీ తహసీల్దార్, మరో ఇద్దరు సిబ్బంది సర్వేలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సర్వేలో ఏవో జానకీరాములు, ఆర్ఐ శ్యాంసుందర్‌రెడ్డి, ఓర్సు శ్రీనివాస్, ఏఈవోలు సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● పెద్దఅడిశర్లపల్లి,(ఆంధ్రజ్యోతి): మండలంలో ఘనపురం, గుడి పల్లి గ్రామాల్లో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో గుట్టలు, రియల్ వెంచర్, రోడ్లును సర్వే చేశారు. 20 ఏళ్ల క్రితం ఇళ్ల నిర్మాణం కోసం అమ్మిన భూములకు రైతు భరోసా వస్తుందని ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నా అధికారులను మచ్చిక చేసుకుని ధరణిలో మరల నమోదు చేసుకున్నారని దీంతో వారికి రైతు భరోసా వస్తుందని యజమానులు సర్వే అధికారులకు ఫిర్యాదు చేశారు.

● చింతపల్లి,(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపల్లి గ్రామంలోసర్వే తహసీల్దార్ రమాకాంత్‌శర్మ పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆర్ఐ సునీత, ప్రశాంత్, పాల్గొన్నారు.



వేములపల్లి : తిమ్మారెడ్డిగూడెంలో క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్న రెవెన్యూ, వ్యవసాయాధికారులు

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటంపేట(తిదేడు) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్‌చారి అనారోగ్యంతో హైదరాబాద్‌లో ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గురువారం గోవర్ధన్‌చారిని పరామర్శించారు. మెరుగైన వైద్య అందించాలని వైద్యులకు సూచించారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

చింతపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు త్వరగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా సర్వేలో రైతులందరికీ భరోసా పథకాన్ని అమలు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

మిర్యాలగూడ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ భూమి చుట్టూ కంచె వేస్తుండగా పనులను అడ్డుకొని దాడికి పాల్పడిన వ్యక్తిపై బాధిత దంపతులు గురువారం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. విశ్రాంత అధ్యాపకుడు మన్నెం బుచ్చిరెడ్డికి అద్దంకి-నార్కట్‌పల్లి బైపాస్ రోడ్డు వెంట సర్వే నంబర్ 627, 638లలో 1.13 ఎకరం భూమి ఉంది. దాని చుట్టూ కంచెవేస్తుండగా మన్నెం సత్యనారాయణరెడ్డి జోక్యం చేసుకొని దాడికి పాల్పడినట్లు బాధితుడు బుచ్చిరెడ్డి తెలిపారు. ఈ దాడిలో బుచ్చిరెడ్డి భార్య కవిత గాయపడింది. కాగా బాధిత దంపతులిచ్చిన ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు.

భీమారం-సూర్యాపేట రోడ్డుపై గుంతలు పూడ్చివేత

● సొంత ఖర్చులతో మరమ్మతు చేపట్టిన కాంగ్రెస్ నేత

వేములపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రధాన రహదారి భీమారం- సూర్యాపేట రోడ్డుపై గుంతలపడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు పాదూరి కిరణ్‌రెడ్డి గురువారం రూ. 20 వేల సొంత నిధులతో గుంతలను పూడ్చివేశారు. సంక్రాంతి రోజు తమ గ్రామానికి చెందిన పోరెడ్డి వెంకటరమణరెడ్డి రోడ్డుపై ఉన్న గుంతల వల్ల ప్రమాదం జరిగి మృతి చెందడంతో స్పందించి రోడ్డుపై ఉన్న ప్రమాదకర ప్రాంతాల్లో మట్టిని పోసి గుంతలను పూడ్చివేయించారు. శెట్టిపాలెం, మొల్కపట్నం గ్రామాల మధ్య ఉన్న రోడ్డుపై గుంతల పడి తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని పూడ్చడంలో మాత్రం ఆర్అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తారు రోడ్డు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పులిపాక నాగేందర్, బొమ్మగాని సురేష్, వెంకటరమణ, నరేష్, సతీష్, యాదగిరి ఉన్నారు.



మరమ్మతులు చేయిస్తున్న కాంగ్రెస్ నాయకుడు కిరణ్‌రెడ్డి

కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డికి నివాళి

మిర్యాలగూడ రూరల్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీ మంత్రి ఉత్తమ పార్లమెం టేరియన్ అవార్డు గ్రహీత సూదిని జైపాల్‌రెడ్డి 83వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో గల స్ఫూర్తి స్థల్ వద్ద రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట తడకమళ్ల పీఏసీఎస్ ఛైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, పాదూరి శేఖర్‌రెడ్డి, నాగభూషణం ఉన్నారు.



జైపాల్‌రెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి